విశాఖపట్టణం
గురువారం 10 సెప్టెంబర్ 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 209 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## ఇక బ్యాంకాక్‌కు రయ్.. రయ్..!

విశాఖ నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్

వారానికి రెండు రోజుల పాటు అందుబాటులోకి

భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి అంతర్జాతీయ సర్వీసు

2

## అక్కడున్న రవాణా సౌకర్యాలేంటి..?

అల్లూరి ఎయిర్ పోర్టుకు రాకపోకలు ఎలా

అన్ని వివరాలు మా ముందుంచండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

2



## రాష్ట్రానికి మూడు బుల్లెట్ రైళ్లు

హైదరాబాద్, చైన్నై, బెంగళూరు మీదుగా రాకపోకలు

అమరావతి మీదుగా చెన్నైకి రూట్ మ్యాప్

(అమరావతి - జయజయహే)

ఏపీ మీదుగా వెళ్లే బుల్లెట్ రైళ్లపై కీలక అప్డేట్ వచ్చింది. ఏపీ మీదుగా మూడు బుల్లెట్ రైళ్ల కారిడార్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైళ్ల కారిడార్లను ఏపీ మీదుగా ప్రతిపాదించారు. దీంతో రానున్న రోజుల్లో ఏపీలో బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ రాజధాని అమరావతి మీదుగా వెళ్లనుంది. అమరావతి మీదుగా చెన్నైకు రూట్ మ్యాప్ ఫిక్స్ చేశారు. ఈ కారిడార్‌లో ఎక్కువ భాగం ..మిగతా 2లో

# మార్చికి భూ సమస్యలన్నీ పరిష్కారం

రీ సర్వేతో అవకతవకలకు చెక్

బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూములకు భద్రత

గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో వ్యవస్థ ధ్వంసం

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మా ధ్యేయం

సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

పి.గన్నవరం మీ భూమి - మీ హక్కుకు హాజరు







(కోనసీమ - జయజయహే)

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే ఉ ంటున్నానని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చేలా చేయటమే అసలైన సుపరిపాలన అని దానికి కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పందువారిపేటలో నిర్వహించిన మీ భూమి- మీహక్కు గ్రామసభలో సీఎం పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రతి నెలలోనూ వీలైనన్ని సార్లు ప్రజల మధ్యకు వచ్చి బాగోగులు తెలుసుకుంటున్నానని అన్నారు. ప్రతినెలా మొదటి తేదీనే పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ప్రజల్ని కలుస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నానని అన్నారు. పీ4తో సామాజిక బాధ్యత కింద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి చేస్తేనే సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని జీవన ప్రమాణాలు పెంచి అంతా గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**భూమికి భద్రత**

ప్రతీ నెలా 9 తేదీనే మీ భూమి- మీ హక్కు కార్యక్రమానికి హాజరై రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. భూమిపై రైతులు, యజమానులకు హక్కులు కల్పించేలా కూటమి ..మిగతా 3లో

# విశాఖ-విజయవాడ రైల్వే మార్గం సుగమం

నాలుగు లైన్ల రైల్వే నెట్ వర్క్ కు ఓకే

ఏడు కీలక రైల్వే మార్గాల్లో రైల్వే సామర్థ్యం పెంపు

కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో రైల్వే రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలోని ప్రధాన రైల్వే మార్గాలను మరింత ఆధునీకరించడంతో పాటు రవాణా సామర్థ్యాన్ని పెంచే దిశగా పలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ఏడు కీలక రైల్వే కారిడార్లలో నాలుగు లేన్ల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో దక్షిణ భారత రైల్వే నెట్‌వర్క్‌కు భారీ ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా హౌరా--చెన్నై రైల్వే కారిడార్‌లో భాగంగా విశాఖపట్నం, విజయవాడ మీదుగా నాలుగు లేన్ల రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధి చేయనున్నారు. ఈ విస్తరణతో ఈ మార్గంలో రైళ్ల రాకపోకల సామర్థ్యం ..మిగతా 3లో





## బీజేపీకి ఫుల్ ఫండింగ్..!

1,473 కోట్లు నిధుల రాబడి

కాంగ్రెస్ కు కేవలం రూ. 207 కోట్లు మాత్రమే

కమలానికి ఏడు రెట్లు ఎక్కువ నిధులు

ఎలక్షన్ కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్‌లో వెల్లడి

2



## పాదయాత్ర 2.0 చేస్తా

వచ్చే ఎడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో శ్రీకారం

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కీలక ప్రకటన

బాపట్ల నియోజకవర్గ నేతల సమావేశంలో వెల్లడి

(తాడేపల్లి - జయజయహే)

ఏపీ, తెలంగాణలో వచ్చే ఏడాది పాదయాత్ర సీజన్ మొదలయ్యేలా కనిపిస్తోంది. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తున్న వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను రాష్ట్రవ్యాప్తంగా 'పాదయాత్ర 2.0' చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ సెంట్రల్ ఆఫీసులో పర్చూరు నియోజకవర్గ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో జగన్ పాల్గొన్నారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో తాను పాదయాత్ర ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. రాబోయే 2029 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో వైసీపీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల ..మిగతా 2లో

# ఆ ఇద్దరి పనేనా!

చిన్న శీను పార్టీ మార్పు వెనుక కీలక మంత్రాంగం

వ్యవహారం చక్కబెట్టిన ఎంపీ సానా సతీష్, నిర్మాత బండ్ల గణేశ్..?

రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)ధ



విజయనగరం జిల్లాకు చెందిన నేత చిన్న శ్రీను తెలుగుదేసం పార్టీలో చేరడానికి తెరవెనుక పకడ్బందీ వ్యూహం నిడిచినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా వ్యవహారం నడిచినప్పటికీ ఎక్కడా గుట్టు చప్పుడు కాకుండా చక్కబెట్టడం వెనుక ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. విజయనగరంతో పాటుగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో కాపు సామాజికవర్గంతో పాటుగా వైసీపీలో తిరుగులేని అగ్రనేతగా ఉన్న బొత్స సత్యనారాయణ కుటుంబీకుడుగా ఉండి, రాజకీయంగా ఎదిగి, చివరకు అతనకు సైతం ఏమాత్రం అనుమానం రాకుండా తెలుగుదేశం పార్టీలో చిన్నశ్రీను చేరడం వెనుక పెద్ద రాజకీయమే నడిచినట్లు రాజకీయవర్గాల సమాచారం. చిన్నశ్రీను టీడీపీలో ..మిగతా 2లో

## నేటి నుంచి కలెక్టర్ల సదస్సు

రెండు రోజుల పాటు నిర్వహణ

19 అంశాలపై సమీక్షించనున్న సీఎం



2



## టీవీకే కూటమికి కొత్త పేరు

సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయెన్స్‌గా ఖరారు

కూటమి సమావేశంలో సిద్ధాంతాలు, అజెండా ఫైనల్

2

## 15న పోలింగ్ కేంద్రాల ముసాయిదా

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు

2

## వస్తోంది.. సూపర్ స్పెల్..!

12 నుంచి 21 మధ్య భారీ వర్షాలు

రుతుపవనాలు మందగించే వేళ భారీ వర్ష సూచన

లోటు వర్షపాతంలో ముగియనున్న నైరుతి

2

# బీజేపీకి ఫుల్ ఫండింగ్..!

## 1,473 కోట్లు నిధుల రాబడి

## కాంగ్రెస్ కు కేవలం రూ. 207 కోట్లు మాత్రమే

## కమాలానికి ఏడు రెట్లు ఎక్కువ నిధులు

## ఎలక్షన్ కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్‌లో వెల్లడి

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ భారీగా విరాళాలు వచ్చాయి. కాంగ్రెస్‌తో పోలిస్తే భారీగానే వ్యత్యాసం కనిపించింది. బీజేపీ కేంద్ర కార్యాలయానికి మాత్రమే దాదాపు రూ.1,473 కోట్లు నిధులు వచ్చాయి. కానీ కాంగ్రెస్ కు మాత్రం కేంద్ర, రాష్ట్ర విభాగాలన్నింటినీ కలిపి వచ్చిన ఆదాయం రూ.207 కోట్లు మాత్రమే వచ్చింది. అంటే బీజేపీకి వచ్చిన మొత్తం నిధులు కాంగ్రెస్ కంటే ఏడు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇరు పార్టీలు ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల్లో ఈ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మార్చి 15 నుంచి మే 6 వరకు బీజేపీ కేంద్ర కార్యాలయానికి రూ.1472.8 కోట్లు ఆదాయం వచ్చినట్లు ఈసీకి సమర్పించిన వివరాల్లో వెల్లడైంది. అయితే కేరళ, బంగాల్ ఎన్నికలకు సంబంధించిన బీజేపీ ఖర్చుల నివేదికలు ఇంకా బహిర్గతం కాలేదు. ఆయా రాష్ట్రాల వివారలు కూడా కలిపితే పార్టీ మొత్తం ఆదాయం ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎన్నికల ప్రారంభంలో మార్చి 15న బీజేపీ కేంద్ర కార్యాలయ ఖాతాల్లో సుమారు రూ.6,722.6 కోట్లు ఉన్నాయి. మే 6 నాటికి ఆ మొత్తం రూ.7,627.2 కోట్లకు చేరింది. అంటే ఎన్నికల వ్యవధిలోనే కేంద్ర కార్యాలయ నిధుల్లో రూ.904.6 కోట్ల పెరుగుదల నమోదైంది. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ మాత్రం ఎన్నికల సమయంలో ఆర్థిక పరిస్థితి భిన్నంగా కనిపించింది. ఐదు రాష్ట్రాల పార్టీ విభాగాలు, కేంద్ర కార్యాలయాన్ని కలిపి ఎన్నికల ప్రారంభంలో సుమారు రూ.169.06 కోట్లు ఉన్నాయి. ఇందులో రూ.22.9 కోట్లు నగదు రూపంలో, రూ.146.1 కోట్లు బ్యాంకు ఖాతాల్లో ఉన్నాయి. ఎన్నికలు ముగిసే సమయానికి ఈ మొత్తం సుమారు రూ.103.2 కోట్లకు తగ్గింది. అంటే ఎన్నికల కాలంలో కాంగ్రెస్ నిధుల్లో దాదాపు రూ.65.86 కోట్ల క్షీణత నమోదైంది.

### బీజేపీ ఖర్చు ఎక్కడెంత?

ఇప్పటివరకు బహిర్గతమైన బీజేపీ వ్యయ వివరాల ప్రకారం, అసోం, తమిళనాడు, పుదుచ్చేరిల్లో సుమారు రూ.159.7 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో రూ.130.4 కోట్లు సాధారణ పార్టీ ప్రచారానికి, మిగిలిన మొత్తం అభ్యర్థులు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించింది. అసోంలో బీజేపీ అత్యధికంగా రూ.96.27 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో రూ.76.73 కోట్లు పార్టీ సాధారణ ప్రచారానికి, రూ.19.54 కోట్లు అభ్యర్థుల కోసం ఖర్చయ్యాయి. సాధారణ ప్రచార వ్యయంలో ప్రకటనలకు దాదాపు రూ.37 కోట్లు, స్టార్ క్యాంపెయినర్ల ప్రయాణానికి రూ.27.3 కోట్లు ఖర్చయ్యాయి. ఇక తమిళనాడులో బీజేపీ రూ.51.56 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో రూ.44.51 కోట్లు సాధారణ ప్రచారానికి, రూ.7.05 కోట్లు అభ్యర్థుల కోసం వెచ్చించింది. మీడియా ప్రకటనలకు సుమారు రూ.23.96 కోట్లు, స్టార్ క్యాంపెయినర్ల ప్రయాణానికి రూ.10.04 కోట్లు ఖర్చు చేసింది. ప్రచార సామగ్రికి మరో రూ.5.85 కోట్ల వరకు వెచ్చించింది. పుదుచ్చేరిలో బీజేపీ మొత్తం రూ.11.90 కోట్ల ఎన్నికల వ్యయాన్ని చూపించింది. ఇందులో రూ.9.19 కోట్లు సాధారణ ప్రచారానికి, రూ.2.71 కోట్లు అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులకు వెళ్లాయి.

### కాంగ్రెస్ ఎన్నికల ఖర్చు రూ.248.55 కోట్లు

ఇక కాంగ్రెస్ ఐదు రాష్ట్రాల్లో కలిపి రూ.248.55 కోట్లు ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇందులో రూ.143 కోట్లు సాధారణ పార్టీ ప్రచారానికి, రూ.105.55 కోట్లు అభ్యర్థుల కోసం ఖర్చు చేసింది. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఐదు రాష్ట్రాల్లో సాధారణ ప్రచారానికి రూ.40.52 కోట్లు ఖర్చు చేయగా, రాష్ట్ర, స్థానిక విభాగాలు మరో రూ.102.49 కోట్లు వెచ్చించాయి. ఈ వ్యయంలో కేరళ అగ్రస్థానంలో నిలిచింది. అక్కడ సాధారణ ప్రచారానికి రూ.59.28 కోట్లు ఖర్చు చేసింది. అసోంలో రూ.22.62 కోట్ల వ్యయం నమోదైంది.



# వస్తోంది.. సూపర్ స్పెల్..!

## 12 నుంచి 21 మధ్య భారీ వర్షాలు

## రుతుపవనాలు మందగించే వేళ భారీ వర్ష సూచన

## లోటు వర్షపాతంలో ముగియనున్న నైరుతి

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ఈ ఏడాది వర్షాకాలం ఆఖరి ఘట్టానికి చేరుకుంటున్న వేళ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఒక కీలక అప్‌డేట్ ఇచ్చింది. భారత్ నుంచి నైరుతి రుతుపవనాలు అధికారికంగా వైదొలిగే ముందు, దేశవ్యాప్తంగా మరొకసారి పవర్‌ఫుల్ స్పెల్ రాబోతోంది. సెప్టెంబర్ 12 నుంచి 21 మధ్య కాలంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు మళ్లీ ఊపందుకునే అవకాశం ఉందని ఉపగ్రహ చిత్రాలు, వాతావరణ నమూనాలు స్పష్టం చేస్తున్నాయని వివరించింది. సాధారణంగా జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నాలుగు నెలల పాటు సాగే నైరుతి రుతుపవనాల కాలంలో ఈ చివరి వర్షపు జల్లులు అత్యంత కీలకమైనవిగా మారనున్నాయి. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఇన్సాట్-3డీఎస్ శాటిలైట్ పంపిన తాజా చిత్రాల ప్రకారం.. దేశంలో వాయవ్య భాగంలో మేఘాల సాంద్రత తగ్గినప్పటికీ, తూర్పు- దక్షిణ భారత ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన వర్షపు మేఘాలు చురుగ్గా ఉన్నాయి. ఈసారి నైరుతి రుతుపవనాలు సమూలంగా ఒకేలా సాగలేదు. కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు పడితే, మరికొన్ని ప్రాంతాలు తీవ్ర లోటును పరిస్థితులను ఎదుర్కొన్నాయి. కాగా ఇప్పటివరకు నమోదు అయిన గణాంకాల ప్రకారం దేశంలో సాధారణ వర్షపాతం కంటే 14 శాతం లోటు నమోదైంది. దీనికి ప్రధాన కారణం పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'ఎల్ నినో' ప్రభావమేనని నిపుణులు చెబుతున్నారు. ఎల్ నినో కారణంగా రుతుపవనాల వ్యవస్థ బలహీనపడటంతో, వర్షాలు ఒకేచోట కురవకుండా తీవ్రమైన ప్రాంతీయ వ్యత్యాసాలను చూపించాయి. సెప్టెంబర్ 21 తర్వాత వచ్చే ఈ వర్షాల స్పెల్ ముగిసిన వెంటనే, వాయవ్య భారతదేశం (రాజస్థాన్, పంజాబ్) నుంచి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ వేగవంతం కానుంది. అక్కడి నుంచి క్రమంగా దక్షిణ, తూర్పు దిశగా రుతుపవనాలు వెనక్కి తగ్గుతాయి. కాబట్టి రాబోయే 10 రోజుల వర్షపాతమే ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో పడే ఆఖరి ప్రధాన వర్షాలుగా భావించవచ్చు

# నేటి నుంచి కలెక్టర్ల సదస్సు

## రెండు రోజుల పాటు నిర్వహణ

## 19 అంశాలపై సమీక్షించనున్న సీఎం

(అమరావతి - జయజయహే)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు జరుగనుంది. జిల్లా కలెక్టర్లతో రెండు రోజుల పాటు ఈ సమావేశం నిర్వహించనున్నారు. రేపు (గురువారం), శుక్రవారం వరకు రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేస్తారు. జీఎస్డీపీ, సూపర్ సిక్స్, తాగునీరు, గృహనిర్మాణం, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్‌పై మొదటిరోజు ముఖ్యమంత్రి చర్చించనున్నారు. రెండోరోజు ఈ- గవర్నెన్స్, ఫైళ్ల పరిష్కారం, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, కేంద్ర నిధుల వినియోగంతో పాటు పలు అంశాలపై సీఎం సమీక్షించనున్నారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్లతో పాటు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, విభాగాధిపతులు పాల్గొననున్నారు. 7వ కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల నివేదికతోనే మొదటి రోజు సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆర్థిక వృద్ధి, సంక్షేమం, మానవాభివృద్ధి, సాంకేతికత, పెట్టుబడులు, శాంతిభద్రతలు లాంటి కీలక విభాగాల వారీగా ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. అలాగే ప్రభుత్వ సేవలు, వివిధ పథకాల అమలు వంటి వాటిపై క్షేత్రస్థాయి పరిస్థితులపై కలెక్టర్లకు సీఎం మార్గనిర్దేశం చేస్తారు.

### రెండు రోజులు.. 19 అంశాలపై సమీక్ష..

మొదటి రోజున జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర విజన్‌కు జిల్లాస్థాయి రోడ్‌మ్యాప్‌లపై సీఎం చంద్రబాబు సమీక్షిస్తారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు, తాగునీరు, గృహనిర్మాణం, ఆరోగ్యం, విద్యారంగంలో పురోగతి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్ సదస్సులో పలువురు కలెక్టర్లు ప్రదర్శిస్తారు. రెండో రోజు సదస్సులో ఈ- గవర్నెన్స్, ఫైళ్ల పరిష్కారం, ఆర్టీజీఎస్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లాల వారీగా ర్యాంకింగ్స్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, నైపుణ్యాభివృద్ధి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం, శాంతిభద్రతలపై సమీక్షించి అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్ధేశం చేయనున్నారు.

# టీవీకే కూటమికి కొత్త పేరు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

తమిళనాడులో కొత్త రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేతృత్వంలోని కొత్త కూటమి ఆవిర్భవించింది. దానికి "సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్" అని పేరు పెట్టారు. చెన్నైలోని పనైయూర్‌లో ఉన్న పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన రెండో కూటమి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ తెలిపారు. తమిళనాడు హక్కుల కోసం పోరాడే పార్టీలన్నీ ఈ కూటమిలో ఉన్నాయని ఆయన చెప్పారు. త్వరలో జరిగే ఉపఎన్నికల్లో కూటమి ఉమ్మడిగా పోటీచేస్తుందని మాణికం ఠాగూర్ ప్రకటించారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, రాష్ట్ర హక్కుల సాధనే ధ్యేయంగా బరిలోకి దిగనున్న కొత్త కూటమి త్వరలో జరిగే ఉపఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహరచన చేస్తోంది. టీవీకే వ్యవస్థాపకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో కాంగ్రెస్, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐఎంయూఎల్) వంటి కీలక భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఇక బ్యాంకాక్‌కు రయ్.. రయ్..!

(విశాఖపట్నం - జయజయహే)

అక్టోబర్ 27 నుంచి భోగాపురం-బ్యాంకాక్ మధ్య ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వారానికి రెండుసార్లు విమాన సర్వీసును ప్రారంభించనుంది. ఈ ప్రాంతానికి ఇది ఒక కీలక మలుపు అని విమాన ప్రయాణికులు అభివర్ణిస్తున్నారు. భోగపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం అక్టోబర్ 27న ఈ సర్వీసు ప్రారంభం అవుతుంది. సంవత్సరాల తరబడి చేసిన కృషి ఫలితంగా ఆ తేదీ నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ భోగాపురాన్ని బ్యాంకాక్‌తో కలుపుతూ నేరుగా సర్వీసులను నడపనుంది. పెద్ద ఫార్మాస్యూటికల్ రంగం, ఒక ప్రధాన ఓడరేవు, అభివృద్ధి చెందుతున్న ఐటీ కారిడార్లు, సముద్రపు ఆహార ఎగుమతి మార్కెట్ ఉన్నప్పటికీ.. విశాఖపట్నానికి అంతర్జాతీయ కనెక్టివిటీ ఒక పెద్ద అడ్డంకిగా ఉంది. విదేశాలకు కనెక్టింగ్ ఫ్లైట్లు అందుకోవడానికి ప్రయాణికులు, వ్యాపార ప్రతినిధులు సాధారణంగా హైదరాబాద్, చెన్నై లేదా న్యూఢిల్లీ లాంటి వాటిపై ఆధారపడవలసి వస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ నిరంతర విజ్ఞప్తుల ఫలితంగా ఈ సర్వీసు ప్రారంభమవుతోంది. ఇది ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కల. విశాఖపట్నాన్ని థాయిలాండ్ రాజధానితో అనుసంధానించడం ద్వారా ఈ మార్గం పలు ఆర్థిక రంగాలకు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. విడుదలైన విమాన షెడ్యూల్ ప్రకారం, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వారానికి రెండుసార్లు ఈ సర్వీసును నడుపుతుంది. ఫ్లైట్ ×శ 904 ప్రతి మంగళవారం, శుక్రవారం ఉదయం 11.30 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది. అక్కడి స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4 గంటలకు బ్యాంకాక్‌లో దిగుతుంది. తిరుగు ప్రయాణ విమానం, ×శ 903 బుధవారాలు, శనివారాలు తెల్లవారుజామున బ్యాంకాక్ కాలమాన ప్రకారం.. 2.10 గంటలకు బ్యాంకాక్ నుండి బయలుదేరి, భారత కాలమాన ప్రకారం.. తెల్లవారుజామున 3.55 గంటలకు విశాఖపట్నంలో చేరుకుంటుంది. ప్రారంభ వన్-వే ఎకానమీ ఛార్జీలు రూ.16,300 నుండి రూ.19,400 మధ్య ఉండటంతో, ఈ ఫ్లైట్స్ వారాంతపు విహార యాత్రికులకు, కార్పొరేట్ ప్రయాణికులకు ఇద్దరికీ అనుకూలంగా ఉంటుంది. థాయ్ బీచ్‌లు లేదా బౌద్ధ పర్యాటక ప్రదేశాలను సందర్శించాలనుకునే వారికి ఈ కనెక్టివిటీ చాలా బాగుంటుంది. విశాఖపట్నం సముద్రపు ఆహార ఎగుమతిదారులతోపాటుగా వేగవంతమైన కార్గో రవాణా ద్వారా ప్రయోజనం పొందుతారు. ఈ మార్గం మెడికల్ టూరిజానికి కూడా కొత్త మార్గాలను తెరుస్తుంది. ఇది ఆగ్నేయాసియా నుండి రోగులను ఉత్తర ఆంధ్రలోని విస్తరిస్తున్న ఆసుపత్రులకు తీసుకురావడంతో పాటు, ప్రాంతీయ నిపుణుల విదేశీ ప్రయాణాలను కూడా సులభతరం చేస్తుంది. అక్టోబర్ 27 సమీపిస్తున్న తరుణంలో భోగాపురం నుండి నడవనున్న అంతర్జాతీయ విమాన సర్వీసు ఒక కీలక మలుపుగా నిలుస్తుంది. విశాఖపట్నం ఇకపై కేవలం ఒక ప్రాంతీయ స్థాయి కేంద్రం మాత్రమే కాదు.. ప్రపంచ విమానయాన చిత్రపటంలో పేరు సంపాదించుకుంటుందని నిపుణులు చెబుతున్నారు.

# రాష్ట్రానికి మూడు బుల్లెట్ రైళ్లు

మొదటి పేజీ తరువాయి...

ఏపీలోనే ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరో అప్డేట్ వచ్చింది. ఈ మార్గానికి సంబంధించి రూట్ మ్యాప్‌ను అధికారికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్ ఏపీలోని పలు నగరాలు, పట్టణాలను కలపనుంది.

### రూట్ మ్యాప్ ఖరారు

హైదరాబాద్-చెన్నై కారిడార్ ఏపీలోకి ఎంట్రీ ఇవ్వగానే తొలి స్టేషన్ పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఉండనుంది. ఈ మేరకు రూట్ మ్యాప్ ఖరారు అయింది. ఇప్పటికే భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించి జాతీయ హైస్పీడ్ రైలు సంస్థ ఏపీకి లేఖ రాసింది. భూమిని వీలైనంత త్వరగా అప్పగించాలని ఆదేశించింది. రెవెన్యూ రికార్డు, క్షేత్రస్థాయిలో భూముల సర్వే అనంతరం రైల్వేశాఖకు భూములను అప్పగించాలని సూచించింది. దీంతో ఏపీ ప్రభుత్వం భూసేకరణపై దృష్టి పెట్టింది. దీంతో ఏపీ ప్రభుత్వం భూముల గుర్తించడం, గ్రామాల సరిహద్దులను మ్యాపింగ్ చేయడంపై ఫోకస్ పెట్టింది. ఈ కారిడార్ పూర్తయితే అమరావతి నుంచి గంటలోనే చెన్నైకు చేరుకోవచ్చు. అలాగే ఏపీలోని ఇతర నగరాలకు నిమిషాల వ్యవధిలోనే ప్రయాణం చేయవచ్చు. అమరావతి-చెన్నై మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గుతుంది. ఎలివేటెడ్ కారిడార్ విధానంలో బుల్లెట్ రైల్ కారిడార్లు నిర్మించనున్నారు. అంటే నేలపై కాకుండా ఆకాశ మార్గంలో పిల్లర్లను నిర్మిస్తారు. దీని వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకపోవడంతో పాటు ఎలాంటి అడ్డంకులు లేకపోవడం వల్ల గరిష్ట వేగంతో బుల్లెట్ రైళ్లు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ కారిడార్‌లో భాగంగా ఏపీలోని పలు నగరాల్లో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం అవ్వగా.. త్వరలో డీపీఆర్ పనులు మొదలుకానున్నాయి. కాగా దేశంలో తొలి బుల్లెట్ రైలు ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌లో రానున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ఆగస్ట్ 15న తొలి రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ వేగవంతంగా పనులు చేపడుతోంది. ఇప్పటికే ఈ కారిడార్ పనులు 80 శాతం వరకు పూర్తయ్యాయి. మిగతా పనులు కూడా త్వరలో పూర్తి కానున్నాయని తెలుస్తోంది.

# 15న పోలింగ్ కేంద్రాల ముసాయిదా

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు

(అమరావతి - జయజయహే)

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫొటో ఓటర్ల జాబితాలను ఎన్నికల కమిషన్ అధికారులు ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 14వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా రూపకల్పన చేయనున్నారు. సెప్టెంబర్ 15వ తేదీన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా ప్రచురించనున్నారు. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, వినతులను స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 16వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ అధికారులు సమావేశం కానున్నారు. సెప్టెంబర్ 18వ తేదీన పోలింగ్ స్టేషన్ల జాబితాకు జిల్లా కలెక్టర్లు ఆమోదం తెలపనున్నారు. సెప్టెంబర్ 19వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించనున్నారు.

# అక్కడున్న రవాణా సౌకర్యాలేంటి..?

(అమరావతి - జయజయహే)

విజయనగరం జిల్లా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై హైకోర్టు స్పందించింది. విశాఖపట్నం నగరం నుంచి ఈ కొత్త విమానాశ్రయానికి ప్రజా రవాణా (కనెక్టివిటీ) సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందులో భాగంగా విమానాశ్రయం చేరుకునేందుకు ఎలాంటి రవాణా సౌకర్యాలు కల్పించారు, ఏయే సమయాల్లో బస్సులు తిప్పుతున్నారు, ఎన్ని విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి, ఆయా సమయాలకు తగ్గట్టు రవాణా సౌకర్యం ఉందా తదితర వివరాలను తమ ముందు ఉంచాలని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సివిల్, వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమాశ్రయం నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్ వేశారు. వారి తరఫున న్యాయవాది వి.లక్ష్మీహరీశ్ వాదనలు వినిపిస్తూ భోగాపురం విమానాశ్రయం చేరుకోవడానికి పెద్ద సమస్యగా ఉందన్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది అన్నారు. బస్సుల సౌకర్యం లేదన్నారు. ఒకసారిగా విశాఖ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం భోగాపురం విమానాశ్రయానికి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాలేమిటో చెప్పాలని ఏజీని ప్రశ్నించింది. రాష్ట్రప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ సాధారణ రవాణా బస్సుల సౌకర్యంతో పాటు అదనంగా 20 ఎలక్ట్రికల్ బస్సులు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నడుస్తున్నాయన్నారు. కార్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వాదనలపై ధర్మాసనం స్పందిస్తూ రాత్రి ఏడు గంటల తర్వాత విమానాలు రాకపోకలు సాగించడం లేదా అని ప్రశ్నించింది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన బస్సులు సరిపోవేమోనని అభిప్రాయపడింది. విమానాల రాకపోకల సమయం, ఆ సమయాల్లో కల్పించిన రవాణా సౌకర్యాలేమిటో కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది.

# ఆ ఇద్దరి పనేనా!

మొదటి పేజీ తరువాయి...

చేరడానికి ముఖ్యంగా ఓ ఎంపీ, మరో సినీ ప్రొడ్యూసర్ కీలక భూమిక పోషించినట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు పేర్లు కూడా రాజకీయవర్గాల్లో చర్చకు వస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ అత్యంత సన్నిహితుడైన ఎంపీ సానా సతీష్, సినీరంగం నుంచి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కుటుంబానికి అత్యంత ఆత్మీయుడుగా పేరుగాంచిన నిర్మాత బండ్ల గణేశ్ ముఖ్య భూమిక పోషించారని చర్చ నడుస్తోంది. విజయనగరం జెడ్పీ స్థానానికి తన కుమార్తె బొత్స అనూష పోటీ చేస్తుందని బొత్స సత్యనారాయణ ప్రకటన చేసిన తర్వాత నుంచి మనస్తాపానికి గురైన చిన్నశ్రీను టీడీపీలో చేరేందుకు బండ్ల గణేశ్ ను సంప్రదించారని తెలుస్తోంది. ఇటీవల బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి కూడా చిన్న శ్రీను, ఆయన కుమార్తె సిరి సహస్ర కూడా హాజరయ్యారు. బండ్లతో వారికి ఉన్న సాన్నిహిత్యం మేరకే వివాహానికి ఆహ్వానం ఇవ్వడం, ఆ తర్వాత వీరు హాజరుకావడం జరిగిందని చర్చ సాగుతోంది. అయితే టీడీపీలో చేరితే వచ్చే ప్రాధాన్యత, లభించే పదవులు వంటి బేరసారాలకు సంబంధించి ఆయన ఎంపీ సానా సతీష్ ద్వారా టీడీపీ పెద్దలు చంద్రబాబు, లోకేశ్ తో సంప్రదించి వ్యవహారాన్ని పూర్తి

చేసారని టాక్. చివరకు చిన్నశ్రీను తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నారని ముందు రోజు వరకు ఇటు విజయనగరం, అటు విశాఖ టీడీపీ నేతలకు సైతం లీక్ కాకుండా జాగ్రత్త పడ్డారట. చివర నిమిషంలో విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు అవాక్కయినా సరే, అధిష్టానం నిర్ణయం మేరకు ఓకే చెప్పాసరట. అయితే చిన్న శీను కుమార్తె విజయనగరం మేయర్ పోస్టు కు పోటీ చేస్తారని బయటకు చెబుతున్నా, ఆమెను గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలిపేందుకు రంగం సిద్ధమైందని రాజకీయ వర్గాల కీలక సమాచారం. చివర నిమిషంలో రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయో చాడాల్సి ఉంది.

# పాదయాత్ర 2.0 చేస్తా

మొదటి పేజీ తరువాయి...

సమస్యలను నేరుగా తెలుసుకోవడమే పాదయాత్ర లక్ష్యంగా పేర్కొన్నారు. గతంలో వైఎస్ జగన్ చేపట్టిన 'ప్రజా సంకల్ప యాత్ర' ఆయన రాజకీయ జీవితంలోనే కీలకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తూ అధికారం సొంతం చేసుకున్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ పేరుతో ఏపీ ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని, ఇవన్నీ కోర్టులో చెల్లవని సీఎం చంద్రబాబుకు ముందే తెలుసునన్నారు. ా×= ప్రక్రియతో రాష్ట్రంలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని, చంద్రబాబు ఉండగా ఎన్నికలు సజావుగా సాగే అవకాశమే లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని, ఎలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయో అర్థం చేసుకుని వైసీపీ నేతలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గట్టిగా పోరాటం చేసి ఎన్నికల్లో విజయాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు.

### వైసీపీ ఘన విజయం

2017 నవంబర్ 6న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ స్మృతి వనం నుంచి ప్రారంభమైన ఆ యాత్ర సుమారు 341 రోజుల పాటు సాగింది. అప్పటి మొత్తం 13 జిల్లాల్లోని 134 నియోజకవర్గాలు, 2,516 గ్రామాల మీదుగా 3,648 కిలోమీటర్లు చేసిన ఈ పాదయాత్రలో కోట్ల మంది ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ఆ రోజుల్లో ప్రతిపక్ష నేతగా రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, అన్ని వర్గాల సమస్యలను తెలుసుకున్న జగన్ 'నవరత్నాలు' సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించారు. ఈ ప్రజా సంకల్ప యాత్ర అందించినప్రజాదరణతోనే 2019 సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 151 స్థానాల్లో ఘనవిజయం సాధించి అధికారంలోకి వచ్చింది. మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు 'పాదయాత్ర 2.0' చేస్తానని జగన్ నిర్ణయం తీసుకున్నారు.

# సమస్యలపై ప్రజలకు అండగా వైసీపీ

## స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి

### పార్టీ శ్రేణులకు బొత్స, కేకే పిలుపు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 9, జయ జయహే :**



వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, పార్లమెంట్ సమన్వయకర్త బొత్స ఝాన్సీ లక్ష్మి తదితరులు హాజరై దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ చేశారు. అలాగే " వెన్ను పోటు పార్టీ - వెన్ను పోటు పాలన " కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఏకగ్రీవాలకు వెళ్లకూడదని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ సూచించారని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాడుతూ ప్రజలకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీకి చెందిన మేయర్‌ను దౌర్జన్యంగా పదవి నుంచి దించేశారని బొత్స ఆరోపించారు. విశాఖ నగరంలో సగం ప్రాంతం తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రులు, ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కూటమి ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారం కంటే దోపిడీపైనే దృష్టి పెట్టారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని పేర్కొన్న బొత్స, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరోజైనా విశాఖ ప్రజల సమస్యలపై దృష్టి సారించారా అని ప్రశ్నించారు. విశాఖ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కొన్ని మీడియా సంస్థలకు కనిపించడం లేదా అని నిలదీశారు. పోలవరం, తాగునీటిపై ప్రశ్నలు పోలవరం నీళ్లు విశాఖకు ఎక్కడ ఇచ్చారని బొత్స ప్రశ్నించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఫోటో, ఓటర్ కార్డు తదితర వివరాలతో పారదర్శకమైన పార్టీ డేటాను రూపొందించాలన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ బాధ్యతలు, కార్యక్రమాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటేనే రాజకీయ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలమన్నారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎ. సి. తిప్పల నాగి రెడ్డి , నియోజకవర్గం సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు , శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు , మాజీ మంత్రి పసుపులేటి బాల రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య, శోభ హైమవతి, నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, వీసం రామ కృష్ణ , పెడాడ రమణి కుమారి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరి బాబు సుంకర , పార్టీ పర్యవేక్షకులు గుడిమెట్ల రవి రెడ్డి, సి.ఇ.సి సభ్యులు కోలా గురువులు , ఎస్.ఇ.సి సభ్యులు కొట్టమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, రొంగలి జగ్గనాథం, ఐ.హెచ్. ఫారోకి, పీలా వెంకట లక్ష్మి , పోతిన హనుమత రావు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు తాడి జగన్నాథ రెడ్డి , జి ఎస్ వి వి కె ఎ ఎన్ రాజు , కోరుకొండ వెంకట రత్న స్వాతి , పీవీఎస్వీ ప్రసాద్ రాజు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ, పెర్ల విజయ చందర్, ఎస్.ఎన్.కె. మహంతి, పోతిన శ్రీనివాసరావు, జీలకర్ర నాగేంద్ర, ద్రోణంరాజు శ్రీ వాస్తవ, గంద్రాజు వెంకట రవి రాజు, పివి సురేష్, రాష్ట్ర పార్టీ అనుబంద విభాగాల అధ్యక్షులు రాష్ట్ర పార్టీ అనుబంద విభాగాల కార్యనిర్వాహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు , మాజీ కార్పొరేటర్లు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, పార్టీ మరియు అనుబంద విభాగాల జిల్లా, నియోజకవర్గం, మండలం మరియు వార్డులు అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు .

### విశాఖ-విజయవాడ

# రైల్వే మార్గం సుగమం

మొదటి పేజీ తరువాయి...

పెరగడంతో పాటు ప్రయాణికులు, సరుకు రవాణాకు మరింత సౌకర్యం కలిగే అవకాశం ఉంది. అదేవిధంగా ముంబై--చెన్నై రైల్వే కారిడార్‌లో భాగంగా గుంతకల్లు, రేణిగుంట మీదుగా నాలుగు లేన్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మార్గం దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలను అనుసంధానించే కీలక రైల్వే మార్గాల్లో ఒకటిగా ఉంది. నాలుగు లేన్ల విస్తరణ పూర్తయితే రైళ్ల వేగం, మార్గ సామర్థ్యం, సరుకు రవాణా సామర్థ్యం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అనేక ప్రధాన రైల్వే మార్గాల్లో ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో అదనపు లైన్ల నిర్మాణం ద్వారా రైళ్ల రాకపోకలకు ఎదురయ్యే సమస్యలను తగ్గించడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలను ప్రధాన పోర్టులు, నగరాలతో అనుసంధానించడంలో ఈ కారిడార్లు కీలకంగా మారనున్నాయి. కేంద్ర కేబినెట్ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్లే కీలక రైల్వే మార్గాలకు మరింత ప్రాధాన్యం లభించనుంది. విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్లు, రేణిగుంట వంటి ప్రధాన రైల్వే జంక్షన్ల మీదుగా నాలుగు లేన్ల నెట్‌వర్క్ అభివృద్ధి చెందితే భవిష్యత్‌లో పెరగనున్న ప్రయాణికుల, సరుకు రవాణా అవసరాలను తీర్చేందుకు ఇది ఉపయోగపడనుంది. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గ సమావేశంలో రైల్వే రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దేశంలో అధిక రద్దీ ఉన్న ఏడు కీలక రైల్వే కారిడార్లను నాలుగు లేన్లు, నాలుగు ట్రాక్‌లకు విస్తరించే ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. ముఖ్యంగా కోల్‌కతా -- ఢిల్లీ, చెన్నై--కోల్‌కతా, ఢిల్లీ--ముంబై, ముంబై--చెన్నై, బిలాస్‌పూర్--కట్నీ వంటి కీలక మార్గాల్లో రైల్వే సామర్థ్యాన్ని పెంచనున్నారు. ముంబై--హౌరా హై డెన్సిటీ నెట్‌వర్క్‌లో భాగంగా ఖరగ్‌పూర్--ఝార్సుగూడ మధ్య 367 కిలోమీటర్ల నాలుగో లైన్‌కు రూ.6,528 కోట్లతో ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే అరకున్నం--రేణిగుంట మధ్య మూడో, నాలుగో లైన్ల నిర్మాణానికి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఒక్కో లైన్ 77 కిలోమీటర్ల పొడవుతో ఉండగా, ఈ ప్రాజెక్టుకు రూ.1,936 కోట్లు ఖర్చు కానుంది. దేశంలోని సుమారు 11,000 కిలోమీటర్ల హై డెన్సిటీ రైల్వే కారిడార్లు దాదాపు 40 శాతం రైల్వే ట్రాఫిక్‌ను నిర్వహిస్తున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. ఇప్పటికే 2,000 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మరో 5,000 కిలోమీటర్ల పనులు పురోగతిలో లేదా ఆమోద దశలో ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని 14 జిల్లాల్లో సుమారు 656 కిలోమీటర్ల మేర రైల్వే నెట్‌వర్క్ విస్తరించనుంది. 4,790 గ్రామాలకు చెందిన సుమారు 56 లక్షల మందికి మెరుగైన రైలు కనెక్టివిటీ లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం వెల్లడించింది.

### అరెస్టుతో అణచలేకపోయారు..

# ప్రజల హృదయాల నుంచి తొలగించలేకపోయారు!

### హోం మినిస్టర్ అనిత

**విజయవాడ, సెప్టెంబర్ 9, (జయ జయహే)**



మూడేళ్ల క్రితం ఇదే రోజున అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ విజయవాడలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించచిన హోం మినిస్టర్ వంగలపూడి అనిత చంద్రబాబు అరెస్టు ఘటనను ప్రజాస్వామ్య విలువలను కలచివేసిన సంఘటనగా పేర్కొంటూ పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు సమయంలో కొందరు రాజకీయ ప్రత్యర్థులు వికృత ఆనందం పొందారని, అయితే ప్రజలు మాత్రం ఆ ఘటనను తీవ్రంగా పరిగణించి తమ మనసులోని నిర్ణయాన్ని ఓటు ద్వారా స్పష్టం చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక నాయకుడిని రాజకీయంగా అణచివేయాలనే ప్రయత్నాలు చేసిన వారికి ప్రజలే తగిన సమాధానం చెప్పారన్నారు. చంద్రబాబు అరెస్టును చూసి ఆనందించిన వారు నేడు రాజకీయంగా 11 సీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు. చంద్రబాబును అరెస్టు చేసినా ప్రజల హృదయాల నుంచి ఆయనను తొలగించలేకపోయారని అన్నారు. కష్టకాలంలో ప్రజలు చూపిన ఐక్యత, నమ్మకం, ధైర్యం మరువలేనివని పేర్కొన్నారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి తమ సంఘీభావాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. చంద్రబాబు అరెస్టు జరిగిన సమయంలో ఆయనపై అనేక రకాల రాజకీయ ఆరోపణలు, విమర్శలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనించారన్నారు. ప్రజల తీర్పు ద్వారా చంద్రబాబు నాయకత్వంపై తమకున్న విశ్వాసాన్ని మరోసారి చాటిచెప్పారని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని ఈ పరిణామాలు నిరూపించాయని తెలిపారు.

# మార్చికి భూ సమస్యలన్నీ పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పాలకులు రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి వ్యవస్థను ధ్వంసం చేశారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి ప్రజల భూముల్ని కాజేసే ప్రయత్నం చేశారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసేశామని తెలిపారు. గత పాలకులు రీసర్వే పేరుతో అనేక ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని.. పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వ భూములపై కూడా తమ ఫోటోలు వేసుకున్నారని అన్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదన్నారు చంద్రబాబు. ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని 22ఏ జాబితాలో చేర్చి ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే పటిష్టంగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి ఎక్కడా అవకతవకలు లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్ , బ్లాక్ చెయిన్ టెక్నాలజీ లాంటి భద్రతా ఫీచర్లను పెట్టి పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని అన్నారు.

**రెవెన్యూ సంస్కరణలు**

భూమికి భద్రత ఇవ్వటమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ 8234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 36 లక్షల రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చినట్టు సీఎం వివరించారు. వచ్చే మార్చి నాటికి 8,582 గ్రామాల్లో 56 లక్షల పాస్ పుస్తకాలు



అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవల్ని అందుబాటులోకి తెచ్చామని అన్నారు. వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని రూ.వెయ్యికే పరిమితం చేశామని అన్నారు. 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగిందన్నారు. తప్పులు సరిచేసి 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి సమస్యను పరిష్కరించామని చంద్రబాబు వివరించారు. శెట్టిపల్లి కంగుంది, వట్టి చెరుకూరు, ముదినేపల్లి లాంటి చోట్ల దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు విముక్తి కల్పించామని తెలిపారు. అమలాపురంలోని మాచవరం, ముమ్మిడివరం, రామచంద్రాపురంలో బ్రిటీష్ కాలంలో 1908 నుంచి 22 ఏ1 కింద భూములు నిషేధంలో ఉన్నాయని ఈ సమస్యను కూడా పరిష్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. 56.37 ఎకరాల భూమిని 1410 మందికి లబ్ది కలిగేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గొడ్డలి పార్టీ చేసిన తారుమారు చేసిన రికార్డుల్ని ప్రక్షాళన చేసి భూ సమస్యల్ని కొలిక్కి తెస్తున్నామని సీఎం వివరించారు.

**సముద్రంలోకి వెయ్యి టీఎంసీలు**

నీటి భద్రతకు, భూమి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నుంచి ఈ ఏడాది వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలోకి వెళ్లిందన్నారు. ఆ నీటిని వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలిగేదని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రామ్ వాల్ కొట్టుకు పోయిందని.. రాజకీయ కక్షతో కాంట్రాక్టర్ని మార్చటంతో ప్రాజెక్టు ఆలస్యమైందని స్పష్టం చేశారు. 2024లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతు ఢిల్లీలోనూ సంజీవనిగా పనిచేసిందని రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నట్టు వివరించారు.

### ఒంగోలులో 4వ ప్రపంచ

# తెలుగు మహా సభలు

### డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఒంగోలు సెప్టెంబర్ 9, జయ జయహే**

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏపీ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 5,6 తేదీలలో ఒంగోలు నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో 4వ ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నామని డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దివ్యశ్రీ డాక్టర్ భానుమతి రామకృష్ణ వేదికపై 16 ఏళ్ల లోపు బాల బాలికలకుపాడనా తెలుగు పాట ( కరోకే మాధ్యమం ద్వారా) కార్యక్రమం రెండు రోజుల పాటు పరిషత్తు నిర్వహించ నున్నదని అధ్యక్షులు డా గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ప్రాథమిక పరిశీలన, ఎంపిక కై కరోకే మాధ్యమం ద్వారా రెండు గీతాల్ని రికార్డు చేసి ఈమెయిల్ శ్రీవిద్యజేవి8ఏజిమెయిల్. కాం ద్వారా జొన్నలగడ్డ వల్లీ శ్రీవిద్య కి 30 సెప్టెంబర్ లోపున పంపాలని కోరారు. ఇందులో ఎంపిక అయిన వారికి సమాచారం నేరుగా 15 అక్టోబర్ లోపున తెలియజేయబడుతుందన్నారు . ఎంపిక అయిన వారు రెండు గీతాలు సోలో, యుగళ గీతం లో పాడవలసి వుంటుందని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య , సంగీత విలువలు ఉన్న గీతాలు పాడాలని, అశ్లీలమైన గీతాలు , జాతీయ సమైక్యత కు విఘాతం కల్గించే గీతాలు పాడరాదన్నారు. ఎంపికయిన వారికి స్థానిక డార్మెంటరీ సదుపాయం, స్థానిక రవాణా సదుపాయాలతో వేదికపై ప్రశంసా పత్రము, శాలువా, పతకముతో సత్కారం ఉంటుందని కార్యదర్శి రెడ్డప్ప ధవేజి, సమన్వయ కర్తలు డా. కే . మురళీ ధర్ రెడ్డి, శ్రీ కోగంటి శ్రీకాంత్ లు తెలిపారు.



# గెడ్డ ఆక్రమణపై గంటా ఆగ్రహం

**బీమిలి, సెప్టెంబర్ 9: (జయ జయహే)**

జీవీఎంసీ 1 వ వార్డు పరిధిలోని బాలాజీనగర్ లో గెడ్డ ఆక్రమణల పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన అనధికారిక రోడ్డు కోసం వాడుక నీరు ప్రవహించే గెడ్డలను పూడ్చడమేమిటని ప్రశ్నించారు. రియర్ ఎస్టేట్ వెంచర్ వేస్తున్న రియల్టర్ సహా స్థానికంగా కొందరు రైతులు పొలాల్లోకి వెళ్లే తోవ కోసం గెడ్డ కప్పేస్తున్నారని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఇలాంటి కార్యకలాపాలను నిలువరించాలని.. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఎమ్మార్వో పి.రామారావును ఆదేశించారు. వ్యర్థాలతో నిండిపోయిన బాలాజీనగర్ గెడ్డను శుభ్రం చేయాలని భీమిలి జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ కు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తమ్మిన సూరిబాబు, గంటా నూకరాజు, పాసి త్రినాథ్, దండి వెంకటేష్, కురుమిన లీలావతి, గరే సదానంద, కొప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్ పోలీసింగ్‌తో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

### అధికారులకు జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాలు

**రాజమహేంద్రవరం: జయ జయహే సెప్టెంబర్ 10**




తూర్పుగోదావరి జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అధ్యక్షతన ఎస్సై స్థాయి నుంచి పైస్థాయి అధికారులతో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, హత్య, పోక్సో, అత్యాచారం, డెకాయిటీ, రాబరీ, వాహనాల దొంగతనాలు, మిస్సింగ్, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు, ఎన్ డి పి ఎస్ కేసులు, పెండింగ్ కేసులు, ఎన్‌బిడబ్ల్యూలు, రికవరీలు తదితర అంశాలపై పోలీస్ స్టేషన్, సర్కిల్ వారీగా సమీక్ష నిర్వహించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టి విద్యార్థులు, యువతలో విస్తృత అవగాహన కల్పించాలని, గంజాయి, డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ఓవర్లోడ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ-చలాన్ల ద్వారా కఠినంగా జరిమానాలు విధించాలని తెలిపారు. కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిర్ణీత గడువులో చార్జిషీట్లు దాఖలు చేయాలని, స్మార్ట్ పోలీసింగ్‌ను సమర్థంగా అమలు చేసి జిల్లా ర్యాంకింగ్‌ను మెరుగుపరచాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయగా, ఆంధ్రప్రదేశ్ పోలీస్ మీట్‌లో పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, , డిఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.



## నిజం గెలిచింది అంటూ నినాదాలు చేసిన తెలుగుదేశం తమ్ముళ్లు

గూడెం కొత్తవీధి (జయ జయహే)

సీలేరులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అరెస్ట్ చేసి మూడు సంవత్సరాలు కావడంతో ఆ చీకటి రోజును గుర్తుచేసుకుంటూ స్థానిక టీడీపీ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన ప్రకటించి నిజం గెలిచింది అంటూ నినాదాలు చేశారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నాగూర్ మీరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఇన్‌చార్జి బొర్రా కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా కృష్ణ మాట్లాడుతూ నాడు ఇదే రోజున గొడ్డలి పార్టీ అక్రమ కేసులో చంద్రబాబు గారిని అరెస్ట్ చేసింది. 53 రోజులు జైలులో నిర్బంధించింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం చంద్రబాబు కు మద్దతుగా నిలిచింది. మూడేళ్ల క్రితం ఆ చీకటి రోజును గుర్తు చేసుకుంటూ సీలేరులో 53 కొవ్వొత్తు లు వెలిగించి నిజం గెలిచింది అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బాలకృష్ణ, మారిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ఉచిత భోజనం

నక్కా జ్ఞానేశ్వరరావు
సీలేరు: (జయ జయహే)

మానవ సేవే మాధవసేవ అంటూ మారుమూల ప్రాంతాల నుంచి సీలేరు ఆసుపత్రికి వచ్చేగర్భిణీ స్త్రీలు పట్ల నక్కా జ్ఞానేశ్వరరావు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఇప్పటివరకూ ఆసుపత్రికి ప్రసవంకు వచ్చే బాలింతలకు ఉచిత బోజనం అందించే నక్కా జ్ఞానేశ్వరరావు తాజాగా గర్భిణీలకు కూడా ఉచిత బోజనం బుధవారం నుంచి ఏర్పాటు చేశారు. సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు ప్రసవానికి వచ్చే బాలింతలకు గత అయిదు సంవత్సరాలుగా ఉచిత బోజనం అందిస్తున్నారు. అయితే ప్రతీ నెల9న ఆసుపత్రికి సీలేరు పీహెచ్‌సీకు మారుమూల ప్రాంతాలు నుంచి పెద్ద సంఖ్యలో గర్భిణీలు రావడం, వారు బోజనాలకు ఇబ్బందులు పడటం గుర్తించిన నక్కా జ్ఞానేశ్వరరావు బుధవారం నుంచి ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యపరీక్షలకు వచ్చిన గర్భిణీలకు ఉచిత బోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నక్కా జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ గర్భిణీలకు ఏదో ఒక సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో తాము ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. అదేవిధంగా మారుమూల ప్రాంతాల నుంచి డెలివరీ అయ్యి ఆసుపత్రికి లో ఉండే బాలింత కూడా ప్రతిరోజు ఆసుపత్రికి భోజనం తీసుకొచ్చి అందిస్తామని ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గిరిజనులు వినియోగించుకోవాలని తెలిపారు. ఆస్పత్రిలో వైద్యాధికారి తో చీటీ రాసుకొని వచ్చిన మరుక్షణమే భోజనం ఇస్తామని అన్నారు.

# ఆత్మనిర్భర్ అణుబలం దిశగా భారత్

(ప్రతాప్)



విద్యుత్ కోసం భారత్ ఇక కేవలం మెగావాట్లను లెక్కించే దశలో లేదు. కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ వంటి భవిష్యత్ పరిశ్రమలకు నిరంతర విద్యుత్ అవసరం. మరోవైపు బొగ్గు ఆధారిత విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. సౌర, పవన విద్యుత్ ఎంత వేగంగా విస్తరించినా, అవి వాతావరణ పరిస్థితులపై ఆధారపడతాయి. ఈ రెండు సవాళ్ల మధ్య అణుశక్తి నిరంతర, తక్కువ కార్బన్ విద్యుత్‌కు కీలక ఆధారంగా ముందుకొస్తోంది.

అందుకే 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలన్న భారత లక్ష్యం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం దేశ అణు విద్యుత్ సామర్థ్యం 8.78 గిగావాట్లు మాత్రమే. అంటే మరో రెండు దశాబ్దాల్లో దాన్ని దాదాపు పదకొండు రెట్లు పెంచాలి. ఇది సాధారణ విస్తరణ కాదు.. భారత ఇంధన విధానానికే ఒక పెద్ద పరీక్ష.

ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం 2031--32 నాటికి అణు విద్యుత్ సామర్థ్యం సుమారు 22 గిగావాట్లకు చేరాలి. ఆ తర్వాత భారత అణుశక్తి విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో స్వదేశీ ప్రెజరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్లు, లైట్ వాటర్ రియాక్టర్ల ద్వారా మరో 32 గిగావాట్లు జోడించాలన్నది లక్ష్యం. మిగిలిన 46 గిగావాట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు రంగం, సంయుక్త భాగస్వామ్యాల ద్వారా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అంటే 100 గిగావాట్ల లక్ష్యాన్ని ప్రభుత్వ రంగం ఒక్కటే సాధించలేదు; ప్రైవేటు మూలధనం, అంతర్జాతీయ సాంకేతికత, దేశీయ తయారీ---మూడూ కలిసి పనిచేయాల్సిందే.

ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది. విదేశీ సాంకేతికతను ఎంతవరకు స్వీకరించాలి? స్వదేశీ సామర్థ్యాన్ని ఎంతవరకు పెంచుకోవాలి?

భారీ అణు రియాక్టర్ల నిర్మాణంలో అమెరికా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాల సాంకేతిక పరిజ్ఞానం భారత్‌కు ఉపయోగపడుతుంది. ఇప్పటికే విదేశీ సహకారంతో లైట్ వాటర్ రియాక్టర్లను భారత్ వినియోగిస్తోంది. కొత్త సాంకేతికతను పూర్తిగా స్వయంగా అభివృద్ధి చేయడానికి పట్టే సమయాన్ని తగ్గించుకోవడానికి అంతర్జాతీయ సహకారం అవసరం. కానీ సాంకేతికతను దిగుమతి చేసుకోవడం వేరు.. సాంకేతికతపై శాశ్వతంగా ఆధారపడటం వేరు.

ఈ తేడాను భారత్ మరచిపోకూడదు. విదేశీ రియాక్టర్ డిజైన్ భారత్‌కు రావచ్చు. కానీ దాని ఇంజినీరింగ్, విడిభాగాల తయారీ, నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి, సరఫరా వ్యవస్థ క్రమంగా దేశీయంగా బలోపేతం కావాలి. అప్పుడే విదేశీ సాంకేతికత భారతీయ సాంకేతిక సామర్థ్యంగా మారుతుంది.

ఇదే సందర్భంలో శాంతి చట్టం--2025 ప్రాధాన్యం సంతరించుకుంది. 2025 డిసెంబర్‌లో చట్టంగా మారిన ఈ వ్యవస్థ అణు విద్యుత్ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యానికి మార్గాన్ని విస్తరించింది. అయితే దాని కింద రూపొందుతున్న ముసాయిదా నిబంధనలు కొత్త ప్రశ్నలను కూడా ముందుకు తెచ్చాయి. విదేశీ రియాక్టర్ డిజైన్ ఇప్పటికే దాని స్వదేశంలో లేదా మరో దేశంలో పనిచేస్తూ ఉండాలి, సంబంధిత విదేశీ నియంత్రణ సంస్థ నుంచి ధ్రువీకరణ ఉండాలి అనే నిబంధనలు ప్రతిపాదిత నియంత్రణ వ్యవస్థలో ఉన్నాయి. అంతేకాక, భారత్‌లోనూ సంబంధిత భద్రతా ఆమోదాలు తప్పనిసరి.

భద్రత పరంగా ఈ నిబంధనలకు బలమైన కారణం ఉంది. అణుశక్తిలో వేగం కంటే భద్రత ముఖ్యం. అయితే అదే సమయంలో అత్యధిక నియంత్రణల వల్ల కొత్త సాంకేతికతలు, ముఖ్యంగా ఇంకా వాణిజ్య స్థాయికి పూర్తిగా రాని కొన్ని చిన్న మాడ్యులర్ రియాక్టర్లు భారత్‌లోకి రావడం ఆలస్యమైతే 100 గిగావాట్ల లక్ష్యంపై ప్రభావం పడవచ్చు. కాబట్టి నియంత్రణలు కఠినంగా ఉండాలి.. కానీ అనవసరంగా సంక్లిష్టంగా ఉండకూడదు.

ఈ నేపథ్యంలో చిన్న మాడ్యులర్ రియాక్టర్లు భారతదేశానికి మరో వ్యూహాత్మక అవకాశంగా కనిపిస్తున్నాయి. 2033 నాటికి కనీసం ఐదు స్వదేశీ చిన్న మాడ్యులర్ రియాక్టర్లను అభివృద్ధి చేసి అమలు చేయాలన్న లక్ష్యం ఉంది. భాభా అణు పరిశోధనా కేంద్రం 220 మెగావాట్ల బీఎస్ఎంఆర్--200, 55 మెగావాట్ల ఎస్ఎంఆర్--55 వంటి నమూనాలపై పనిచేస్తోంది. పెద్ద రియాక్టర్లతో పోలిస్తే చిన్న పరిమాణం, మాడ్యులర్ నిర్మాణం, తక్కువ భూవినియోగం వంటి లక్షణాలు వీటిని పారిశ్రామిక ప్రాంతాలు, పాత బొగ్గు విద్యుత్ కేంద్రాల ప్రదేశాలు, అధిక విద్యుత్ అవసరమయ్యే పరిశ్రమలకు అనుకూలంగా మార్చే అవకాశం ఉంది.

అయితే అణుశక్తి విషయంలో "చిన్నది అంటే చౌక" అని భావించడం సరికాదు. ప్రారంభ దశలో సాంకేతిక అభివృద్ధి, నియంత్రణ, తయారీ వ్యవస్థల ఏర్పాటుకు భారీ పెట్టుబడులు అవసరం కావచ్చు. అందువల్ల ఎస్ఎంఆర్‌లను ఆశాజనక



పరిష్కారంగా చూడాలి కానీ తక్షణ ప్రత్యామ్నాయంగా కాదు.

అణు విద్యుత్ విస్తరణలో మరో మూడు అంశాలు అత్యంత కీలకం---భద్రత, వ్యయం, వ్యర్థాల నిర్వహణ. రియాక్టర్ నిర్మాణం పూర్తయినంత మాత్రాన బాధ్యత ముగియదు. దాని జీవితకాల నిర్వహణ, ప్రమాద నివారణ, రేడియోధార్మిక వ్యర్థాల సురక్షిత నిల్వ, చివరికి డీకమిషనింగ్ వరకు స్పష్టమైన బాధ్యతా వ్యవస్థ ఉండాలి. ప్రైవేటు రంగానికి అవకాశాలు కల్పించినా, అణు భద్రత విషయంలో రాజీ ఉండకూడదు. అణు ఇంధన నియంత్రణ మండలి వంటి సంస్థల స్వతంత్రత, నైపుణ్యం మరింత బలోపేతం కావాలి.

ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడానికి అనుమతుల ప్రక్రియను సరళీకరించడం అవసరం. అదే సమయంలో ప్రజా భద్రతకు సంబంధించిన నియంత్రణను మాత్రం సరళీకరించకూడదు. పెట్టుబడిదారుడికి స్పష్టత, ప్రభుత్వానికి బాధ్యత, నియంత్రణ సంస్థకు స్వతంత్రత---ఈ మూడు కలిసి నడిచినప్పుడే కొత్త అణు యుగం విజయవంతమవుతుంది.

100 గిగావాట్ల అణుశక్తి లక్ష్యం కేవలం విద్యుత్ సామర్థ్యాన్ని పెంచే ప్రణాళిక కాదు. బొగ్గుపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఇంధన దిగుమతులపై ఒత్తిడిని తగ్గించడానికి, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి, 2070 నాటికి నెట్-జీరో లక్ష్యానికి చేరువ కావడానికి ఇది వ్యూహాత్మక అడుగు.

అందుకే భారత్ ముందున్న ప్రశ్న "విదేశీ సాంకేతికతా? స్వదేశీ సాంకేతికతా?" అన్నది కాదు. అసలు ప్రశ్న---"విదేశీ సాంకేతికతను ఎంత వేగంగా స్వదేశీ సామర్థ్యంగా మార్చగలం?"

ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతకు తలుపులు తెరవాలి. కానీ ఆ తలుపు దాటి వచ్చే పరిజ్ఞానం భారతీయ పరిశోధనకు, భారతీయ పరిశ్రమకు, భారతీయ నైపుణ్యానికి బలాన్నివ్వాలి. విదేశీ పెట్టుబడిని స్వాగతించాలి.. విదేశీ ఆధారపడటాన్ని కాదు.

2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను సాధించడం ఒక విజయమే. కానీ ఆ 100 గిగావాట్ల వెనుక భారతీయ జ్ఞానం, భారతీయ తయారీ, భారతీయ సాంకేతికత, భారతీయ భద్రతా సామర్థ్యం నిలబడితేనే అది నిజమైన "ఆత్మనిర్భర్ అణుబలం" అవుతుంది.

# బలహీన రూపాయితో బలహీనమవుతున్న కొనుగోలు శక్తి

(ప్రతాప్)

**ఒక డాలర్ విలువ రూ.95కు చేరువ కావడం ఆర్థిక వార్తల్లో కనిపించే మరో సంఖ్య మాత్రమే కాదు. అది భారత ఆర్థిక వ్యవస్థలోని ఒక కీలక బలహీనతను గుర్తుచేస్తున్న హెచ్చరిక---దేశీయ ఆర్థిక వృద్ధి బలంగా ఉన్నప్పటికీ, విదేశీ ఇంధనం, ముడిసరుకు, సాంకేతిక పరికరాలపై ఆధారపడే స్థాయి ఇంకా ఎక్కువగానే ఉంది. సెప్టెంబరు 8న రూపాయి డాలర్‌తో పోలిస్తే సుమారు రూ.94.66కు పడిపోయింది. అదే సమయంలో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌కు దాదాపు 98 డాలర్లకు చేరింది. అంటే భారత్‌కు ఒకేసారి చమురు ధరల పెరుగుదల, రూపాయి బలహీనత అనే ద్వంద్వ ఒత్తిడి ఎదురవుతోంది.**




ఇక్కడ అసలు ప్రశ్న రూపాయి రూ.95 వద్ద ఆగుతుందా, రూ.96కు వెళ్తుందా అన్నది కాదు. రూపాయి బలహీనపడినప్పుడు దాని భారాన్ని భారత ఆర్థిక వ్యవస్థ ఎంతవరకు భరించగలదు? అన్నదే. భారతదేశం తన ముడిచమురు అవసరాల్లో దాదాపు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. కాబట్టి అంతర్జాతీయ చమురు ధరలో ప్రతి పెరుగుదల భారత దిగుమతి బిల్లును పెంచుతుంది. దానికి తోడు రూపాయి విలువ తగ్గితే అదే డాలర్ చెల్లింపుకు మరిన్ని రూపాయలు అవసరమవుతాయి. ఈ రెండు పరిణామాలు కలిసినప్పుడు వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం, కరెంట్ ఖాతా సమతుల్యతపై ఒత్తిడి పెరుగుతుంది.

ఇది పెట్రోలు, డీజిల్ ధరలకే పరిమితం కాదు. చమురు రవాణా వ్యయానికి పునాది. రవాణా ఖరీదైతే ఆహారం, వినియోగ వస్తువులు, పారిశ్రామిక ఉత్పత్తుల ధరలపై ప్రభావం పడుతుంది. దిగుమతి చేసుకునే యంత్రాలు, ఎలక్ట్రానిక్ భాగాలు, పారిశ్రామిక ముడిసరుకు, కొన్ని ఔషధ తయారీ పదార్థాలు కూడా ఖరీదవుతాయి. అందువల్ల రూపాయి పతనం 'దిగుమతి ద్రవ్యోల్బణం' ద్వారా ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తుంది. అయితే దీనిని ఆటోమేటిక్‌గా వినియోగదారుల ద్రవ్యోల్బణంగా భావించకూడదు; సంస్థలు ధరల పెరుగుదలను ఎంతవరకు భరిస్తాయి, అంతర్జాతీయ ధరలు ఎంతకాలం ఎక్కువగా ఉంటాయి, దేశీయ డిమాండ్ పరిస్థితి ఏమిటన్నదీ నిర్ణయాత్మకమే.

వ్యాపార రంగంపై ప్రభావం మరింత సంక్లిష్టం. ఎగుమతిదారులకు బలహీన రూపాయి కొంత ప్రయోజనం కలిగించవచ్చు. డాలర్‌లో వచ్చే ఆదాయాన్ని ఎక్కువ రూపాయలుగా మార్చుకోవచ్చు. కానీ దిగుమతి ముడిసరుకుపై ఆధారపడే సంస్థలకు అదే రూపాయి పతనం వ్యయాన్ని పెంచుతుంది. అందువల్ల 'బలహీన రూపాయి ఎగుమతులకు మంచిదే' అనే సాధారణ సిద్ధాంతం భారతదేశం వంటి దిగుమతి ఆధారిత తయారీ వ్యవస్థకు పూర్తిగా వర్తించదు. నిజమైన పరిష్కారం పోటీతత్వాన్ని కరెన్సీ బలహీనత ద్వారా కాదు, ఉత్పాదకత, నాణ్యత, సాంకేతికత, మౌలిక వసతులు, సరఫరా గొలుసుల సామర్థ్యం ద్వారా పెంచడం.

విదేశీ విద్య విషయంలో ప్రభావం కుటుంబ బడ్జెట్‌పై నేరుగా పడుతుంది. ఉదాహరణకు ఒక విద్యార్థికి ఏడాదికి 50,000 డాలర్ల ఖర్చు ఉంటే, డాలర్ రూ.85గా ఉన్నప్పుడు అది రూ.42.5 లక్షలు. రూ.95 వద్ద అదే ఖర్చు రూ.47.5 లక్షలు---మారకపు విలువ వల్లే రూ.5 లక్షల అదనపు భారం. విదేశీ విద్య కోసం 2024--25లో భారతీయులు దాదాపు 2.92 బిలియన్ డాలర్లు పంపించారు. విద్యార్థుల సంఖ్య లేదా మొత్తం వ్యయం తగ్గినా, రూపాయి బలహీనపడితే ఒక్కో కుటుంబంపై రూపాయి పరంగా భారం మాత్రం పెరుగుతుంది.

అయితే భారత్ బలహీన స్థితిలో ఉందని చెప్పడం కూడా వాస్తవానికి దూరమే. ఆగస్టు 28, 2026 నాటికి దేశ విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 740.80 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది బాహ్య దెబ్బలను ఎదుర్కొనే భారత సామర్థ్యానికి ముఖ్యమైన రక్షణ. అంతేకాకుండా విదేశీ కరెన్సీ ప్రవాహాలను పెంచేందుకు తీసుకున్న చర్యల ద్వారా ఎఫ్‌సీఎన్ఆర్(బి), విదేశీ కరెన్సీ రుణాలు తదితర మార్గాల్లో సుమారు 136.37 బిలియన్ డాలర్ల సమీకరణ జరిగింది.

అయితే ఇక్కడే విధానపరమైన సవాలు ఉంది. విదేశీ మారక నిల్వలను ఉపయోగించి రూపాయి పతన వేగాన్ని తగ్గించవచ్చు; కానీ రూపాయి దీర్ఘకాలిక బలాన్ని నిల్వలతో కొనలేం. చమురు దిగుమతి ఆధారాన్ని తగ్గించడం, దేశీయ ఇంధన ప్రత్యామ్నాయాలను విస్తరించడం, ఎగుమతి సామర్థ్యాన్ని పెంచడం, తయారీ రంగంలో దేశీయ విలువ జోడింపును పెంచడం, అధిక దిగుమతి ఆధారిత రంగాలకు ప్రత్యామ్నాయ సరఫరా గొలుసులను నిర్మించడం అవసరం. అలాగే విదేశీ మూలధనంపై అతిగా ఆధారపడకుండా దేశీయ పొదుపులు, పెట్టుబడులు, ఉత్పాదకతను బలోపేతం చేయాలి.

రూపాయి స్థిరత్వం కోసం కేంద్ర బ్యాంకు మార్కెట్‌లో జోక్యం చేసుకోవడం అవసరమైనప్పుడు ఉపయోగించాల్సిన సాధనం మాత్రమే. తాజాగా రూపాయి ఒత్తిడిని తగ్గించేందుకు భారతీయ రిజర్వు బ్యాంకు జోక్యం చేసుకున్నప్పటికీ, మార్కెట్‌లోని చమురు ధరలు, అమెరికా వడ్డీ రేట్ల అంచనాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు వంటి బాహ్య అంశాలు ఒత్తిడిని కొనసాగిస్తున్నాయి.

అందుకే రూపాయిని ఒక నిర్దిష్ట సంఖ్య వద్ద నిలబెట్టడం లక్ష్యం కాకూడదు; దాని కొనుగోలు శక్తిని, ఆర్థిక వ్యవస్థ తట్టుకునే సామర్థ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం కావాలి. బలమైన విదేశీ మారక నిల్వలు మనకు రక్షణ కవచాన్ని ఇస్తాయి. కానీ చమురు ఆధారిత దిగుమతులు, తక్కువ విలువ జోడింపు కలిగిన ఎగుమతులు, దిగుమతి ఆధారిత తయారీ కొనసాగితే ఆ కవచంపై ఒత్తిడి పెరుగుతూనే ఉంటుంది.

డాలర్ రూ.95 కావడం సమస్యకు ముగింపు కాదు---మన ఆర్థిక నిర్మాణాన్ని పునఃపరిశీలించాల్సిన సందర్భం. రూపాయి విలువను కాపాడటం అంటే కేవలం కరెన్సీ మారకపు విలువను కాపాడటం కాదు; భారతీయ కుటుంబం కొనుగోలు శక్తిని, విద్యార్థి భవిష్యత్తును, పరిశ్రమల పోటీతత్వాన్ని, దేశ ఆర్థిక స్వావలంబనను కాపాడటం. చివరికి బలమైన రూపాయి మార్కెట్ జోక్యంతో కాదు---బలమైన ఉత్పాదకత, బలమైన ఎగుమతులు, తక్కువ దిగుమతి ఆధారితతతోనే నిర్మితమవుతుంది.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు







**అనకాపల్లి జయ జయహే**

స్థానిక ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో మానసిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కె శ్రీనివాసరావు విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగింది విద్యార్థి దశలో చాలామంది చదువుల్లో మంచి మార్కులు రాలేదని నీట్ పరీక్ష మొదలైన ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంక్స్ రాలేదని చనికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం ఎంతో బాధాకరమని అదే విధంగా విద్యార్థి దశలోనే చాలామంది విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి ఉజ్వలమైన భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సెప్టెంబర్ 10వ తేదీ ఆత్మహత్య నిరోధక దినం సందర్భంగా ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు కళాశాల ప్రిన్సిపల్ బిఎస్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చాలామంది చదువులో బాగా ఒత్తిడికి లోనే అవుతున్నారని విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యానికి పెంపొందించుకోవాలని సమాజంలో మంచిగా అభివృద్ధి చెందాలని అభివృద్ధి చెందడానికి అనేక మార్గాలు ఉన్నాయని జీవితం అనేది ఎన్నో ఎత్తు ఫలాలు ఉంటాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవటానికి కావలసిన మానసిక చర్యను పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అనేక రకాలుగా విద్యార్థులకు ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులు మానసిక స్థార్యానికి కోల్పోయి ఆత్మీయతలు చేసుకోవడం పరిపాటే అయిందని ఎవరైనా మానసిక ఆరోగ్యంగా బాగా లేకపోయినా ఏమైనా పనికిరాని ఆలోచనలు వచ్చిన వారికి మంచి సలహాలు ఇచ్చి వారికి ధైర్యాన్ని ఇచ్చి ఇంకా అంతగా పరిస్థితి చేయి దాటుతున్నది ఉన్న టైంలో 14416 అనే ప్రభుత్వ హెల్ప్ లైన్ నెంబర్ ఫోన్ చేయవచ్చని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల సూపర్డెంట్ అనురాధ కౌన్సిలర్ ప్రభావతి కసింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెందిన ఎమ్మెల్యే హెచ్ .పి శిరీష గుప్తా ఆశా వర్కర్ దేవి అధ్యాపకులు డాక్టర్ కె వి ఎస్ నాయుడు కెప్టెన్ ఏ ఎన్ ఎన్ మూర్తి గర్ల్స్ హాస్టల్ వార్డెన్ గాయత్రి విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## అన్నా క్యాంటీన్ల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

నిడదవోలు పట్టణంలోని 27వ వార్డు పంగిడి రోడ్‌లో ఉన్న అన్నా క్యాంటీన్‌లో నిర్వాహకులు, సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. అన్నా క్యాంటీన్లలో పేదలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడంతో పాటు పరిశుభ్రత, సేవల నాణ్యత, నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నాణ్యత, లబ్ధిదారుల పట్ల సేవా విధానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు నిర్ణీత చెక్‌లిస్ట్ ఆధారంగా క్యాంటీన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, ఆహార నాణ్యత, సర్వీస్, పరిశుభ్రతను పరిశీలించాలని సూచించారు. లబ్ధిదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, సేవల్లో లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నా క్యాంటీన్ కమిటీ చైర్‌పర్సన్ కారింకి నాగేశ్వరరావు, నోడల్ అధికారి ఎస్. హేమంత్ కమల్, మెప్మా సీసీఎం జ్యోతి,అడ్వైజరీ కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారికి సారే-చీర సమర్పణ

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలోని శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా బ్రాహ్మణ మిత్ర సేవా సంఘం, బ్రాహ్మణ మహిళా సంఘం, నిడదవోలు బ్రాహ్మణ సంఘం, మహిళా విభాగం ఆధ్వర్యంలో శ్రీకోటసత్తెమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారే--చీర సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి. హరి సూర్య ప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీ దేవులపల్లి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

## ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం.. పునర్వినియోగిద్దాం, అవగాహన కల్పిద్దాం

**జెసి హెచ్జిఎఫ్ ఐతం వెంకటేష్**

**శ్రీకాకుళం - (జయ జయహే )**




ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం, పునర్వినియోగిద్దాం, అవగాహన కల్పిద్దామని, జెసి హెచ్జిఎఫ్ ఐతం వెంకటేష్ అన్నారు. జెసిఐ ఇండియా 777 జెసిఐ వారంలో భాగంగా మొదటి రోజు, "సస్టైనబుల్ సిప్పింగ్ మిషన్" కార్యక్రమాన్ని జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం రైతు బజార్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జోన్ ప్రెసిడెంట్ ఆర్పిపి చైతన్య. వసంతవాడ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రైతులకు 100 పునర్వినియోగ నీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ బాటిళ్లను హోప్ హాస్పిటల్, శ్రీకాకుళం డైరెక్టర్ డాక్టర్.ఎస్ ఎస్వివి నర్సింగరావు, వన్స్ యోగ సెంటర్, హైదరాబాద్, కిస్న, శ్రీకాకుళం సహకారంతో రైతులకు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ డైరెక్టర్ జూనియర్ జేసీస్ జెఎఫ్ఎం ప్రవీణ్ కుమార్ సింగూరు, చార్టర్ ప్రెసిడెంట్ జెఎఫ్ డి సంతోష్ దూసి, జెకాం చైర్మన్ జెసి ఎస్ వి సతీష్, వైస్ ప్రెసిడెంట్ జెసి సుదర్శన్ పట్నాయక్, సెక్రటరీ, వీక్ చైర్మన్ జెసి హెచ్జిఎఫ్ ఐతం వెంకటేష్, ప్రాజెక్ట్ చైర్‌పర్సన్ జెసి హెచ్జిఎఫ్ డాక్టర్ జ్యోత్స్న సీపాన వైస్ ప్రెసిడెంట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు తమ విలువైన సమయం, సహకారం అందించినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ ప్రెసిడెంట్ జేసి హెచ్జిఎఫ్ షర్మిల ముడిల సమన్వయం చేశారు.



## కూడ రెవిన్యూ గ్రామంలో నూతన రేషన్ డిపో ఏర్పాటు చేయాలి

**డుంబ్రిగూడ: సెప్టెంబర్ 9 జయ జయహే.**

మండలం లోని గసబ గ్రామ పంచాయతీ కూడ రెవిన్యూ గ్రామంలో నూతన రేషన్ డిపో ఏర్పాటు చేయాలనీ స్థానిక ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసిన గసబ పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్ పంచాయతీ ప్రజలు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూడ రెవిన్యూ పరిధిలో 5గ్రామాలలో సుమారు 130మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. కంగారు సొల, కుసుమ కెంద,కూడ, జోడిగూడ, గరిడేలు గ్రామ ప్రజలు లోగిలి రేషన్ డిపో లో సుమారు 25కిలో మీటర్ దూరం వెళ్లి రేషన్ తీసుకుంటున్నారనీ తెలిపారు. గతంలో అధికారులకు స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు కష్టాలు పరిశీలించి అధికారులు వెంటనే నూతన రేషన్ డిపో మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసా అధ్యక్షులు పాంగి. త్రినాధ్,వంతాల. కామేశ్వరరావు, కొర్రా. రాజరావు, మర్రి. రామన్న, కొర్రా. సీతన్న, కొర్రా. దామోదర్, భిమన్న తదితరులు పాల్గొన్నారు.




## సింగవరం గ్రామంలో పొలంబడి కార్యక్రమం

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 10,**

కొయ్యూరు మండలం సింగవరం గ్రామంలో 5వ వారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక చదరపు మీటరుకు ఎన్ని పిలకలు వచ్చాయో లెక్కించి రైతులతో పొలంబడి నిర్వహించడం జరిగింది. పిలకల సంఖ్య ఆధారంగా దిగుబడి ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే రైతులకు వరి పంటలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల మిత్ర పురుగులు తగ్గి శత్రు పురుగుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శివ రామ ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయ అధికారి కళ్యాణి మరియు రైతులు పాల్గొన్నారు.



## క్రీడల్లో మెరిసిన పీఎం పాలెం కానిస్టేబుల్ పావని

**మధురవాడ,జయ జయహే:**

గుంటూరులో జరిగిన 1వ ఏపీ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో పీఎం పాలెం లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ (2009 బ్యాచ్) కానిస్టేబుల్ తాతపూడి పావని అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. చిన్నతనం నుంచే ముప్పల పోలరావు యాదవ్ వద్ద కరాటే శిక్షణ పొందిన తాతపూడి పావని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు గెలుచుకున్నారు. తాజాగా జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈమె కరాటే, టైక్వాండో,పెంచాక్ సిలాట్, బాక్సింగ్ విభాగాల్లో 4స్వర్ణాలు,2రజతాలు, 1కాంస్యంతో మొత్తం 7పతకాలు సాధించారు. ఈప్రతిభతో ఈనెల హర్యానాలో జరగబోయే ఆల్ ఇండియా బాక్సింగ్ టోర్నమెంట్‌కు పావని అర్హత సాధించారు. ఈసందర్భంగా తాతపూడి పావని ని నార్త్ సబ్ డివిజన్ ఏసిపి ఎస్.అప్పలరాజు,పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ,ఎస్సైలు సంతోష్, రాము,నరేష్,శ్రావణి,సిబ్బంది ఘనంగా సత్కరించారు. పోలీస్ విధులతో పాటు క్రీడల్లోనూ రాణించి విశాఖ జిల్లాకు పేరు తీసుకురావడం అభినందనీయమని ఏసిపి పేర్కొన్నారు.




## వృద్ధురాలి మెడలోంచి గొలుసు లాక్కెళ్లిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**నిందితుల నుంచి తులం నల్లపూసల గొలుసు స్వాధీనం.**

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన క్రైమ్ ఎసిపి ఎ.వెంకటరావు**

**మధురవాడ,జయ జయహే:**

వృద్ధురాలిని బెదిరించి మెడలోని నల్లపూసల గొలుసును లాక్కెళ్లిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నేరస్థులను పీఎంపాలెం క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి చోరీకి గురైన లక్ష విలువ చేసే సుమారు తులం నల్లపూసల దండను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సాయంత్రం పీఎంపాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను క్రైమ్ ఎసిపి ఎ.వెంకటరావు వెల్లడించారు. మధురవాడ,షిప్ యార్డ్ కాలనీకి చెందిన పాంగా పుణ్యవతి(64)ఈ నెల 5వ తేదీ సాయంత్రం విజేతా సూపర్‌మార్కెట్ పక్కనున్న ఎస్ఆర్ రాయల్ అపార్ట్‌మెంట్‌లోని తన ఫ్లాట్‌కు నడుచుకుంటూ వెళ్తుండగా,అపరిచిత వ్యక్తి ఆమెను అడ్డుకున్నాడు. ఆమె మెడలోని బంగారు నల్లపూసల గొలుసును తెంచేందుకు యత్నించాడు. బాధితురాలు గొలుసును గట్టిగా పట్టుకోవడంతో, కొంత భాగం తెగి దుండగుడి చేతికి చిక్కింది. ఈక్రమంలో ఆమె కిందపడిపోగా, నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పీఎంపాలెం క్రైమ్ పోలీసులుకేసు నమోదు చేశారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు,డిసిపి (క్రైమ్స్) కె.లతా మాధవి, ఎడిసిపి ఎన్.రమ్య మార్గదర్శకత్వంలో కేసు దర్యాప్తు వేగవంతం చేశారు. నేర స్థలంతో పాటు కమాండ్ కంట్రోల్ సిసి టీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి,అనుమానిత ఫోన్ నంబర్ల సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఉత్తర ప్రదేశ్ మీరట్ జిల్లా సర్ధానాకు చెందిన కమిల్ మాలిక్ (ఏ-1), జావేద్ మాలిక్ (ఏ-2)లను అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి దొంగిలించిన ఒక తులం పైగా నల్లపూసల దండను రికవరీ చేశారు. ఉత్తరప్రదేశ్ అంతర్రాష్ట్ర ముఠాను సమర్థవంతంగా చాకచక్యంగా చాకచక్యంగా పట్టుకున్న క్రైమ్ నార్త్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి.ఎస్.ఎస్.ప్రకాష్, పీఎంపాలెం డిఎస్ఐ ప్రకాష్ రావులతో పాటు ఇతర సిబ్బందిని సిటీ సీపీ శంఖబ్రత బాగ్చీ ప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో ఎసిపి ఎ.వెంకటరావు,ఇన్‌స్పెక్టర్ బి.ఎస్.ఎస్.ప్రకాష్, డిఎస్ఐ ఎస్.సూర్య ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బుల్లయ్య కళాశాలలో భారీ రక్తదాన శిబిరం

**180 యూనిట్ల రక్తం సేకరణ**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 9, జయ జయహే**

రౌండ్ టేబుల్ ఇండియా మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల సహకారంతో కళాశాలలోని బ్లాక్-5లో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మొత్తం 180 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా చైర్మన్ అనిరుధ్ సోంపల్లి, ఏరియా ఏఎస్టీ లోకేశ్వర్ రెడ్డి, చైర్మన్ అజిత్ గుడిమెట్ల, చైర్‌పర్సన్ శ్వేతా సింగల్ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ ఇందిర, రోటరీ జిల్లా 3020 అసిస్టెంట్ గవర్నర్ రామకృష్ణారావు, విద్యార్థులు కూడా కార్యక్రమంలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అనిరుధ్ సోంపల్లి మాట్లాడుతూ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థులు, సిబ్బంది రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా, స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. సమాజం పట్ల బాధ్యతను చాటే ఇటువంటి సేవా కార్యక్రమాలు యువతలో సామాజిక స్పృహను పెంపొందించడంతో పాటు, ఇతరులను కూడా రక్తదానం చేసేందుకు ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. రక్తదానం






ప్రాముఖ్యత, ఆవశ్యకతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడంలో ఈ శిబిరం కీలకంగా నిలిచింది. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య పరిస్థితులు మరియు ఇతర క్లిష్ట సమయాల్లో రక్తం అవసరమైన వారికి స్వచ్ఛంద రక్తదానం ప్రాణాలను కాపాడే మహత్తర సేవగా నిలుస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, రోటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి మరియు విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటీయు మద్దతు

**అనకాపల్లి జయ జయహే**



బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన ఒప్పందాలను ఆమోదించాలని కోరుతూ సెప్టెంబర్ 11న జరిగే బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని వారి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు పేర్కొన్నారు అనకాపల్లి లో ఉన్న అన్ని బ్యాంకులలో బుధవారం నుంచి ఉద్యోగుల సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని పంపిణీ చేసి తమ మద్దతును తెలియజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బ్యాంకు యూనియన్ ఇచ్చిన ఈ సమ్మెలో వాణిజ్య బ్యాంకులతోపాటు గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు కూడా తమ డిమాండ్స్ పరిష్కారానికి సమ్మె చేయటం ఆహ్వానించదగ్గ విషయమని ఆయన అన్నారు వారంలో ఐదు రోజులు బ్యాంకింగ్ కోసం జరిగిన ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా తొక్కి పెట్టిందని కుదిరిన ఒప్పందం ప్రకారం మొత్తం బ్యాంకుల వారీగా సాధించిన ఫలితాలను బట్టి ఆ బ్యాంకుల్లో కింద నుంచి పైదాకా పనిచేసే ఉద్యోగులకు అందరికీ పిఆర్‌పి బెనిఫిట్ అమలు చేయాలని డిమాండ్ ను మోడీ ప్రభుత్వం ఖాదర్ చేయకుండా కేవలం కొంతమంది పై స్థాయి ఉండే అధికారులకు మాత్రమే పరిమితం చేసి మిగతా 95 శాతం మందిని స్కీం నుండి తొలగిస్తూ ఆదేశాలు ఇవ్వటాని సిఐటియు ఖండిస్తున్నదని ఉద్యోగుల మధ్య విభజన తీసుకురావడానికి వారి డిమాండ్లను అంగీకరించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని ఉద్యోగులు వారి ఐక్యతను కాపాడుకుంటూ సమ్మెను విజయవంతం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు మోడీ ప్రభుత్వం మరిన్ని బ్యాంకులను విలీనం చేసే ప్రైవేటీకరణ చర్యలతో పాటు కార్పొరేట్ అధినేతలు బ్యాంకులకు బకాయిలను ఎగ్గొట్టడం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ విధానాల పట్ల బ్యాంకు ఉద్యోగులు ఇతర కార్మికుల ఐక్యంగా పోరాటం చేసి తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని దీంట్లో భాగంగా సెప్టెంబర్ 11న జరిగే సమ్మెలో సిఐటియు ప్రత్యక్షంగా పాల్గొని డిమాండ్ల పరిష్కారాన్ని కృషి చేస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కే ఈశ్వరరావు పి చలపతి తదితరులు పాల్గొన్నారు



## అమృత్ ఉద్యాన్ సందర్శనకు అనంతగిరి ఏకలవ్య విద్యార్థి ఎంపిక

**ప్రిన్సిపాల్ ఈ.మోహన్ నాయక్**

**అరకులోయ: సెప్టెంబర్ 9. జయ జయహే**



న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గల ప్రసిద్ధ 'అమృత్ ఉద్యాన్' సందర్శనకు అనంతగిరి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఈఎంఆర్ఎస్) విద్యార్థి కె. శ్రీకాంత్ ప్రభాకర్ రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 11వ తరగతి (బైపిసి) చదువుతున్న శ్రీకాంత్, తన ప్రతిభతో ఈ విశిష్ట అవకాశాన్ని దక్కించుకున్నారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని 'నెట్స్ రాష్ట్ర గురుకులం ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14 నుండి 17 వరకు న్యూఢిల్లీలో ఈ పర్యటన జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 28 ఏకలవ్య పాఠశాలల నుంచి వచ్చిన నామినేషన్లలో విద్యార్థుల అకడమిక్ ప్రతిభ, నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకొని నిర్వహించిన వడపోతలో శ్రీకాంత్ తుది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈ. మోహన్ నాయక్ మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంత విద్యార్థి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాలకే కాక గిరిజన ప్రాంతానికే ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రథమ పౌరురాలి నివాసమైన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే అరుదైన అవకాశం దక్కడం విద్యార్థి భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అరుదైన విజయాన్ని సాధించిన విద్యార్థి శ్రీకాంత్ ప్రభాకర్‌ను ప్రిన్సిపాల్ ఈ. మోహన్ నాయక్, ఉపాధ్యాయులు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.




## నేర నియంత్రణపై అధికారులు దృష్టి పెట్టాలి

**ఉత్తరాంధ్ర జిల్లా పోలీసు అధికారుల సమావేశంలో**

**పలు సూచనలు చేసిన విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి**

**విశాఖపట్నం జయజయహే**

నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగత పరిష్కారం, ప్రజా భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని విశాఖ రేంజ్ డిఐజీ గోపీనాథ్ జట్టి అధికారులకు ఆదేశించారు .బుధవారం విశాఖ రేంజ్ పోలీస్ అధికారులతో విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోక్సో , వరకట్న వేధింపుల కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. 2026లో నమోదైన 145 మంది బాలికల మిస్సింగ్ కేసుల్లో 142 మందిని, 32 మంది బాలుర కేసుల్లో 30 మందిని సేఫ్‌గా గుర్తించినట్లు తెలిపారు. 2024 నుండి ఇప్పటివరకు 1,215 ఎన్డిపీయస్ కేసుల్లో రూ. 11 కోట్లకు పైగా విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుని 46 మందిపై కేసులు నమోదు చేశామన్నారు . 21 చెక్‌పోస్టుల ద్వారా 1,741 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. సైబర్ బాధితుల సొమ్మును తక్షణమే ఫ్రీజ్ చేయాలని ఆదేశించారు. 1930 హెల్ప్‌లైన్ ద్వారా రూ. 45.97 కోట్ల నష్టానికి సంబంధించి 14,164 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. డిజిటల్ అరెస్ట్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సరిహద్దుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే, రేంజ్ పరిధిలో ఆగస్టు వరకు నమోదైన 690 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని బ్లాక్ స్పాట్ల వద్ద ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 'పల్లె నిద్ర', 'ఇంటింటికీ మీ పోలీస్', మెగా వాహన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వినాయక చవితి మండపాలు, నిమజ్జన ఊరేగింపుల వద్ద డిజేలు, లౌడ్‌స్పీకర్ల సమయ పరిమితి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు . ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు ఎస్పి అమిత్ బర్దార్, అనకాపల్లి ఎస్పి తుహిన్ సిన్హా , విజయనగరం ఎస్పి ఏ.అర్ దామోదర్ , పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పి మాధవ రెడ్డి , శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి లు ప్రత్యక్షంగా పాల్గొనగా వర్చువల్ విధానంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

**భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**ఏపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్యాంబాబు**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 9, జయ జయహే :**



వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు విద్యుత్ అలంకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ జి. శ్యాంబాబు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గణేష్ మండపాల నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 14 నుంచి సెప్టెంబర్ 25 వరకు 11 రోజుల పాటు అధీకృత గణేష్ మండపాలకు విద్యుత్ అలంకరణ కోసం ఉచిత విద్యుత్ సరఫరా అందించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ సరఫరా పొందేందుకు మండపాల నిర్వాహకులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని, నిర్ణీత ప్రొఫార్మాలో మండప వివరాలను నమోదు చేసి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ ఉచిత విద్యుత్ సరఫరా కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్ల వరకు, పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు విద్యుత్ లోడ్‌ను అనుమతిస్తారు. అంతకుమించిన లోడ్ అవసరమైతే సాధారణ తాత్కాలిక విద్యుత్ సరఫరా నిబంధనలను పాటించాలని శ్యాంబాబు స్పష్టం చేశారు. గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా కోసం అధికారిక విద్యుత్ కనెక్షన్లను మాత్రమే వినియోగించాలని, అనధికారిక కనెక్షన్లు లేదా విద్యుత్ దొంగతనానికి పాల్పడరాదని సూచించారు. విద్యుత్ పనులను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్లు లేదా అర్హత కలిగిన నిపుణుల ద్వారా మాత్రమే చేయించాలని తెలిపారు. విద్యుత్ పంపిణీ బోర్డుల్లో (డీబీ బాక్స్) తగిన సామర్థ్యం కలిగిన ఎంసీబీ, ఈఎల్‌సీబీ వంటి భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలని, డీబీ బాక్స్‌లు వాటర్‌ప్రూఫ్‌గా ఉండేలా చూడాలని సూచించారు. ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన నాణ్యమైన వైర్లను మాత్రమే వినియోగించాలని, తెగిన వైర్లు, సడలిన జాయింట్లు లేదా నాసిరకం వైరింగ్‌ను ఉపయోగించరాదన్నారు. ప్రతి గణేష్ మండపానికి సరైన ఎర్తింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలకు సురక్షిత దూరంలో మండపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ పరికరాలపై అధిక లోడ్ పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకే లైన్‌పై అధిక సంఖ్యలో విద్యుత్ పరికరాలను అనుసంధానించరాదని తెలిపారు. విద్యుత్ అలంకరణలకు ఎల్ఈడీ లైట్లను వినియోగించడం ఉత్తమమని, పాత తరహా బల్బులు, నాసిరకం సీరియల్ సెట్ల వినియోగాన్ని నివారించాలని సూచించారు. లైట్లు, వైర్లు గోడలు లేదా లోహ వస్తువులకు నేరుగా తగలకుండా సురక్షితంగా అమర్చాలని పేర్కొన్నారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ లైన్లు, కేబుళ్లు తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎత్తైన విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పరికరాలు తడవకుండా సంరక్షించాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని హెచ్చరించారు. షార్ట్ సర్క్యూట్, స్పార్కింగ్ వంటి పరిస్థితులు గమనించిన వెంటనే మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేసి, విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద పిల్లలను విద్యుత్ వైర్లు, మీటర్లు, డిస్ట్రిబ్యూషన్ బోర్డుల సమీపానికి అనుమతించరాదని, విద్యుత్ పరికరాలను భక్తులకు అందుబాటులో లేకుండా సురక్షితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ నిర్దేశించిన భద్రతా, సాంకేతిక నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని శ్యాంబాబు కోరారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితులు, ఫిర్యాదులు లేదా సహాయం కోసం వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలని ఆయన తెలిపారు. విద్యుత్ భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవచ్చని పర్యవేక్షక ఇంజనీర్ జి. శ్యాంబాబు పేర్కొన్నారు.



## అక్రమ నిర్బంధం నుండి నిజం గెలిచింది ... గరే గురునాథ్

**మధురవాడ ,జయ జయహే:**

ప్రజాసేవకు అంకితమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులతో అరెస్టు చేసి 53 రోజులపాటు నిర్బంధించడం నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ అన్నారు. ఈ సందర్భంగా గరే గురునాథ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు పిఎం పాలెం లో కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచిందంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9 తెలుగు జాతి చరిత్రలో ఎన్నటికీ మర్చిపోలేని చీకటి రోజుగా మిగిలిపోతుందనిపేర్కొన్నారు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేసి నిర్బంధించిన అనంతరం రాష్ట్రంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు స్వచ్ఛందంగా 'నిజం గెలవాలి' అంటూ ఆయనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రజల నుంచి లభించిన అపూర్వమైన మద్దతు చంద్రబాబుపై ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఎన్ని కుట్రలు, అవరోధాలు ఎదురైనా చంద్రబాబు నీతి, నిజాయితీ, ప్రజాసేవను ఎవరూ అణచివేయలేకపోయారని అన్నారు. న్యాయస్థానాల్లో నిజం గెలిచి, కేసులు నిలవకపోవడం ద్వారా ధర్మం, న్యాయం చివరకు గెలుస్తాయనే విషయం మరోసారి రుజువైందని పేర్కొన్నారు.. అనంతరం చంద్రబాబు నిర్బంధం నుంచి విడుదల కావడం, న్యాయస్థానాల్లో కేసులకు ఎదురుదెబ్బ తగలడం నిజం గెలిచిన విజయంగా అభివర్ణించారు. చంద్రబాబును అక్రమంగా నిర్బంధించిన సెప్టెంబర్ 9 నాటి ఘటన టీడీపీతో పాటు తెలుగు ప్రజల్లో చెరగని జ్ఞాపకంగా మిగిలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు బి సి సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, వంద్రాసి అప్పలనాయుడు, కొప్పాక రామకృష్ణ, కొల్లి బాబ్జీ, పాప రెడ్డి, రమణ, లోకేష్, మేకల కృష్ణ ,పిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రివాడలో రేపు రాజ్మా విత్తనాల పంపిణీ

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 10,**

కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయతీలో రేపు రాజ్మా విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం రేపు ఉదయం 10 గంటలకు మర్రివాడ పంచాయతీ పరిధిలో జరగనుంది. గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ పంటగా రాజ్మా సాగును ప్రోత్సహించేందుకు ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరు కానున్నారు.

## భూ ఆక్రమణ దారుల దౌర్జన్యాలపై న్యాయం చేయండి

**పాడేరు జయజయహే**



మా కుటుంబం పై కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా దాడులకు పాల్పడుతున్నారని వారి నుండి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని వంతల అచ్చియమ్మ అధికారులను కోరారు . బుధవారం పాడేరు అధికారులకు సమస్యలపై ఫిర్యాదు చేశారు . అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పాత పాడేరు గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన గ్రామకంటం స్థలంలో నివాసం ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు . 40 ఏళ్లకు పైగా ఇక్కడే జీవిస్తున్నమన్నారు . కిల్లో సుబ్బలక్ష్మి , గిరిజనేతరుడు రవి దంపతులు ఇంట్లోకి దౌర్జన్యంగా చొరబడి తన కోడలు వంతల సీతను బట్టలు చింపి కొట్టినట్లు వాపోయారు . పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కోర్టును ఆశ్రయించినా న్యాయం జరగలేదన్నారు. కలెక్టర్ కార్యాలయ గ్రీవెన్స్ లో పెట్టగా సర్వే చేపట్టారని పేర్కొన్నారు. రెండవ సారి సర్వే చేసేందుకు గుడివాడ గ్రామానికి సంబంధించిన వర్తన భీమన్న మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేస్తున్నప్పుడు అడ్డగించినా పట్టించుకోలేదన్నారు. మా కుటుంబ సభ్యుల నుండి దౌర్జన్యంగా మొబైల్ తీసుకుని అసభ్యకర పదజాలంతో దూసించినట్లు తెలిపారు . అక్రమంగా తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి మేము నివాసం ఉంటున్న స్థలాన్ని , సాగు చేసుకుంటున్న భూమిని దౌర్జన్యంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు . అధికారులకు ఎన్ని సార్లు సమస్య తెలియజేసినా ఎలాంటి చర్యల్లేవని వాపోయారు . ఎలాంటి సాయం లేకుండా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని కన్నీరు మున్నీరవుతున్నారు . తమపై దౌర్జన్యానికి పాల్పడి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని తమ కుటుంబాలకు ప్రాణ రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు 3 ఏళ్లు

**కొయ్యూరులో 53 కొవ్వొత్తులతో నిరసన తెలిపిన టీడీపీ శ్రేణులు**

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 10**



నాడు వైస్సార్సీ పార్టీ అక్రమ కేసులో చంద్రబాబు గారిని అరెస్ట్ చేసిన రోజును గుర్తు చేసుకుంటూ కొయ్యూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు 53 కొవ్వొత్తులు వెలిగించి “నిజం గెలిచింది” అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తోట దొరబాబు మాట్లాడుతూ నేటికి మూడేళ్ల క్రితం ఇదే రోజున అక్రమ కేసులో చంద్రబాబు ని అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో నిర్బంధించారని, ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం చంద్రబాబు గారికి మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ చీకటి రోజును గుర్తు చేసుకుంటూ ఈ కొవ్వొత్తుల కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మాజీ సర్పంచ్ మాకాడ బాలరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిపోయిన సత్తిబాబు, పెస కమిటీ అధ్యక్షులు మొట్టడం వీరయ్య దొర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేర నియంత్రణపై అధికారులు దృష్టి పెట్టాలి

### ఉత్తరాంధ్ర జిల్లా పోలిసు అధికారుల సమావేశంలో

### పలు సూచనలు చేసిన విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి

**విశాఖపట్నం జయజయహే**



నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగత పరిష్కారం, ప్రజా భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని విశాఖ రేంజ్ డిఐజీ గోపీనాథ్ జట్టి అధికారులకు ఆదేశించారు .బుధవారం విశాఖ రేంజ్ పోలిస్ అధికారులతో విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోక్సో , వరకట్న వేధింపుల కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. 2026లో నమోదైన 145 మంది బాలికల మిస్సింగ్ కేసుల్లో 142 మందిని, 32 మంది బాలుర కేసుల్లో 30 మందిని సేఫ్‌గా గుర్తించినట్లు తెలిపారు. 2024 నుండి ఇప్పటివరకు 1,215 ఎన్డిపీయస్ కేసుల్లో రూ. 11 కోట్లకు పైగా విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుని 46 మందిపై కేసులు నమోదు చేశామన్నారు . 21 చెక్‌పోస్టుల ద్వారా 1,741 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. సైబర్ బాధితుల సొమ్మును తక్షణమే ఫ్రీజ్ చేయాలని ఆదేశించారు. 1930 హెల్ప్‌లైన్ ద్వారా రూ. 45.97 కోట్ల నష్టానికి సంబంధించి 14,164 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. డిజిటల్ అరెస్ట్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సరిహద్దుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే, రేంజ్ పరిధిలో ఆగస్టు వరకు నమోదైన 690 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని బ్లాక్ స్పాట్ల వద్ద ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 'పల్లె నిద్ర', 'ఇంటింటికీ మీ పోలీస్', మెగా వాహన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వినాయక చవితి మండపాలు, నిమజ్జన ఊరేగింపుల వద్ద డిజేలు, లౌడ్‌స్పీకర్ల సమయ పరిమితి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికతో సిద్దంగా ఉండాలన్నారు . ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు ఎస్పి అమిత్ బర్దార్, అనకాపల్లి ఎస్పి తుహిన్ సిన్హా , విజయనగరం ఎస్పి ఏ.అర్ దామోదర్ , పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పి మాధవ రెడ్డి , శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి లు ప్రత్యక్షంగా పాల్గొనగా వర్చువల్ విధానంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.



## వీరరాఘవమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

**అమరావతి, సెప్టెంబర్ 9 (జయ జయహే )**

ఇతర గ్రామాల నుండి ప్రభుత్వవైద్య శాలకు వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చే గర్భిణీలు ఆకలితో వెళ్లకూడదని పోషకాహారాన్ని అందించిన వీర రాఘవమ్మను ప్రతివారు ఆదర్శంగా మార్గదర్శకంగా తీసుకోవాలని సత్తెనపల్లి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ మంచాల రమేష్ అన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుంటూరు ఏటి అగ్రహారానికి చెందిన పురమ వీరరాఘవమ్మ సహకారంతో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ ద్వారా వివిధ వైద్య పరీక్షలు చేయించుకునే నిమిత్తం వచ్చినటువంటి గర్భిణీలకు బుధవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వి రాహుల్ మాట్లాడుతూ గర్భిణీలు డాక్టర్ల సూచనలను పాటించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. డాక్టర్ భవనాసి రమ్య మాట్లాడుతూ గర్భిణీలు ఆకలితో ఇబ్బంది పడకుండా పౌష్టికాహారాన్ని అందిస్తున్న నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, షేక్ సుభాని,కోలేటి వెంకటేష్,సిహెచ్సి స్టాఫ్ నర్స్ పూదోట లిల్లీ రోజారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు భోజనంతోపాటు, రెండు కోడిగుడ్లు డ్రై ఫ్రూట్ లడ్లు,వేరుశనగ విత్తనాల లడ్లు,యాపిల్ కాయలు,డ్రాగన్ ఫ్రూట్, అరటి పండ్లు,బత్తాయి కాయలను పంపిణీ చేశారు.

## లారీని వెనుక నుంచి ఢీకొన్న ద్విచక్ర వాహనం

### ఉపాధ్యాయుడి కుమారుడు దుర్మరణం

**ఆనందపురం,జయ జయహే:**



ముందు వెళ్తున్న లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, వెనుక నుంచి ద్విచక్రవాహనం బలంగా ఢీకొన్న ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆనందపురం పోలీసుల కథనం ప్రకారం.. సోంట్యాం గ్రామానికి చెందిన స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు వేలమూరి సుందర బాబు కుమారుడు శ్రీదత్త (21) బుధవారం ఉదయం 10:30 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై సోంట్యాం నుంచి గండిగుండం వైపు ఉన్న సర్వీసు రహదారిపై బయలుదేరాడు. రవిరాజ్ పెట్రోల్ బంక్ దాటిన తర్వాత, కోళ్ల ఫారాల సమీపంలో ముందు వెళ్తున్న కాంక్రీట్ మిశ్రమ లారీ (రెడీమిక్స్ లారీ) డ్రైవర్ ఎటువంటి సంకేతాలు ఇవ్వకుండా, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో వెనుక వస్తున్న శ్రీదత్త తన బైక్‌తో లారీని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీదత్త తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం విమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు శ్రీదత్త అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కళ్లెదుటే కొడుకు ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి తండ్రి సుందరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం సీఐ ఎర్రం నాయుడు కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వి. రమణకు అప్పగించారు. మృతదేహానికి శవపరీక్ష పూర్తయిన అనంతరం దహన సంస్కారాల కోసం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.ల్

## తాగునీరే ఆరోగ్యం

### జెసిఐ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 9, జయ జయహే**




ప్లాస్టిక్ బాటిల్లో మంచినీళ్లు నిల్వ చేసుకుని తాగటం ఆరోగ్యానికి హానికరమని జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) పారమౌంటు ప్రెసిడెంట్ కొండా పృథ్వీరాజ్ పేర్కొన్నారు. జె.సి.ఐ. వారోత్సవాల్లో భాగంగా బుధవారం శంకరమఠం హైవేలో ట్రాఫిక్ పోలీసులకు, ఆటో డ్రైవర్లకు స్టీల్ వాటర్ బాటిల్స్ జెసిఐ సభ్యులు పంపిణీ చేశారు. పానీయ సేవనం పర్యావరణ హితం అనే నినాదంతో జెసిఐ వారోత్సవాల్లో తొలి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 50 మందికి స్టీల్ వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. వివిధ సేవా కార్యక్రమాల ద్వారా జెసిఐ సంస్థను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని జె సి ఐ జోన్ డైరెక్టర్ చైతన్య రాజీవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని, షణ్ముఖ, కె.పార్థు, అపూర్వ తదితరులు పాల్గొన్నారు.



### పర్యావరణహితం..

## జీవన సోపానం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 9, జయ జయహే :**

పర్యావరణ హితమే జీవన సోపానం కావాలని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) వైజాగ్ ప్రెసిడెంట్ రవీంద్ర పేర్కొన్నారు. జేసీఐ వీక్ కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ ఐటి సెజ్ ప్రాంతంలోని పారిశుధ్య, భవన నిర్మాణ కార్మికులకు స్టీల్ నీటి సీసాలను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ బాటిల్లో మంచినీరు తాగటం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను జెసిఐ సభ్యులు వారికి వివరించారు. మంచినీటి సేవనం పర్యావరణహితముగా ఉండాలనే నినాదంతో జెసిఐ వీక్ లో తొలిరోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సుమారు 75 మందికి స్టీల్ వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఐ. వీక్ కోఆర్డినేటర్ మౌళి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భానుచంద్రిక, జెసిఐ ప్రతినిధులు దిలీప్, రాజ్యలక్ష్మి, ప్రకాష్, జోత్స్న, కుసుమ తదితరులు పాల్గొన్నారు.



### విజయవంతంగా

## నిజం గెలిచింది కార్యక్రమం

**కాకినాడ (జయ జయహే)**

కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) సూచనల మేరకు "నిజం గెలిచింది" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మూడు సంవత్సరాల క్రితం, సెప్టెంబర్ 9వ తేదీన నారా చంద్రబాబు నాయుడు ని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేసి, అర్ధరాత్రి ఎన్నో ఇబ్బందుల మధ్య రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, అభిమానులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. విదేశాల్లో, దేశ రాజధానిలో రాష్ట్రాల్లో జిల్లా కేంద్రాల్లో నగరాల్లో పట్టణాల్లో గ్రామాల్లో వార్డుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ 36వ డివిజన్‌లోని బాలాజీ చెరువు సెంటర్ లో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ జరిగిన నిరసన కార్యక్రమాలకు వేదికగా నిలిచింది. అప్పటి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆధ్వర్యంలో దాదాపు 53 రోజుల పాటు పార్టీ పరంగా స్థానిక నాయకులు మరియు కార్యకర్తలందరం సమష్టిగా నిరసనలు నిర్వహించారు తదనంతరం కోర్టులో కూడా ఈ కేసుపై విచారణ కొనసాగగా, చివరకు గౌరవ న్యాయస్థానం చంద్రబాబు నాయుడు కు క్లీన్ చిట్ ఇవ్వడంతో నిజం గెలిచింది అనే విషయం మరోసారి రుజువైంది. అందులో భాగంగా బుధవారం 36వ వార్డులో నిజం గెలిచింది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు



## 59 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆసుపత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నిడదవోలు పట్టణం, నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు రూ. 26.31 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వేలివెన్ను గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు అందజేశారు. అలాగే మరో లబ్ధిదారునికి రూ. 3,56,818 విలువైన ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో 1,324 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 7.98 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరైనట్లు తెలిపారు. ఆపద సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## నిడదవోలులో నిజం గెలిచింది కార్యక్రమం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "నిజం గెలవాలి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ.. ఎటువంటి ఆధారాలు లేకుండా అప్పటి వైకాపా ప్రభుత్వం చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిందని ఆరోపించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచారని తెలిపారు. అరెస్టును నిరసిస్తూ నిడదవోలు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు సుమారు 50 రోజుల పాటు "నిజం గెలవాలి.. చంద్రబాబును విడుదల చేయాలి" అనే నినాదంతో పలు కార్యక్రమాలు నిర్వహించాయని గుర్తుచేశారు. దేశ, విదేశాల్లోని చంద్రబాబు అభిమానులు సైతం తమ మద్దతు తెలిపారని అన్నారు. "అక్రమ అరెస్టు నిలవదు.. నిజం గెలుస్తుంది" అనే నమ్మకంతో ప్రజలు ఎన్నికల్లో వైకాపాకు కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని, ప్రజల తీర్పుతో నిజం గెలిచిందని శేషారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 53 దీపాలు వెలిగించి "నిజం గెలిచింది.. నిజమే గెలిచింది" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బంది అవస్థలు

### పెన్షన్ల కోసం పోటెత్తుతున్న లబ్ధిదారులు

### మొరాయిస్తున్న సర్వర్లో

**మాడుగుల సెప్టెంబరు ,9 జయ జయహే**

పెన్షన్లు కోసం సంబధిత లబ్ధిదారులు సచివాలయాలు వద్ద బారులు తీరుతున్నారు. అయితే సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో సచివాలయ సిబ్బంది అవస్థలు పడుతున్నారు. గత మూడు రోజులుగా మాడుగుల మండలంలో మందికి అప్లోడ్ చేయ గలిగారు అది జిల్లాలో రెండో స్థానంలో కూడా ఉన్నారు. మొదటి స్థానంలో అనకాపల్లి ఉండగా రెండో స్థానంలో మాడుగుల ఉన్నట్టు ఎండిఓకే అప్పారావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం నాటికి సుమారు 500 మందికి పెన్షన్ల దరఖాస్తులు అప్లోడ్ చేశారన్నారు. సచివాలయ సిబ్బంది తగు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ సర్వర్లు సహకరించక పోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఎండిఓ కే అప్పారావు పలు సచివాలయం సందర్శించి తగు సూచనలు చేస్తూ ధైర్యం చెప్పారు. అలాగే మాడుగుల సచివాలయాలకు కార్యదర్శి నాయుడు టిడిపి పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు వెళ్లి లబ్ధిదారులకు ధైర్యం చెప్పారు. సర్వర్ సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో సమస్యలు వస్తున్నాయని చెప్పారు.

For a pure tomorrow.. జయహే



## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**విజయనగరం (జయ జయహే)**

ఎస్ కోట డిపోలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీ అశోక్ , జిల్లా అధ్యక్షుడు తిరుపతి డిపో మేనేజర్ వినతిపత్రం అందజేశారు. కార్మికులకు యాజమాన్యం నిర్ణయించిన ప్రకారం కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. ప్రతి నెల 10 తేదీ లోపు కాంట్రాక్టర్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సూర్య కుమార్, కార్యదర్శి కళా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యా వరణ పరిరక్షణలో ఏలూరుకు జాతీయ స్థాయిగుర్తింపు

**పులి శ్రీరాములు హర్షం**

**ఏలూరు,జయ జయహే**



కేంద్ర పర్యావరణ, అటవీ,వాతావరణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన స్వచ్ఛ వాయు సర్వేక్షన్-2026 సర్వేలో వాయు కాలుష్యాన్ని నియంత్రించటంలో ఏలూరునగరం దేశంలోనే 4వ,స్థానం సాధించటం పట్లహర్షం వ్యక్త మవు తోంది.ఈ మేరకు బుధవారం కేంద్ర ప్రభుత్వ మానవవనరుల మంత్రిత్వ శాఖ జనశిక్షణ సంస్థాన్ మాజీ డైరెక్టర్ పులి శ్రీరాములుఒక ప్రకటన లో హర్షం ప్రకటించారు. గతంలో 31వ, స్థానం లో ఉన్న ఏలూరు కార్పొరేషన్ 4వ స్థానం లోకి రావటానికి కృషి చేసిన కమీషనర్ భాను ప్రతాప్ కు,కార్పోరేషన్ అధికారులకు సిబ్బందికి, సమన్వయంతో పారిశుధ్య కార్మికులను సమర్ధవంతంగా ముందుకు నడిపిన హెల్త్ ఆఫీసర్ ను పులి శ్రీరాములు అభినందించారు.త్వరలో ఏలూరు ను ప్రధమ స్థానం లో నిలపటానికి అందరూ కంకణబద్దులు కావాలని శ్రీరాములు పిలుపునిచ్చారు.




## ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 9, జయ జయహే:**

ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా పాల్గొని ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విమానాశ్రయానికి భోగాపురం పేరును చేర్చండి

**భీశెట్టి బాబ్జి**

**భోగాపురం (జయ జయహే)**



అల్లూరి సీతా రామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి భోగాపురం పేరుని జోడించకుండా జిల్లా వాసులను, భూములు ఇచ్చిన రైతులను అవమానించడం సరికాదని వెంటనే భోగాపురం పేరుని చేర్చాలని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి. ఎన్. మాధవ్ ని కోరారు బుధవారం సాయంత్రం భోగాపురం లో మాధవ్ ని కలిసి వినతిపత్రం అందచేసిన అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం అయిన సంతోషం జిల్లా ప్రజల్లో లేదని పేరు పెట్టకపోవడం, భూములు ఇచ్చిన రైతుల పిల్లలకు ఉపాధి కల్పించక పోవడం, రైతుల కుటుంబాలను కనీసం గౌరవించకపోవడం పునరావాస కాలనిలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించక పోవడం బాధ కలిగించిందని అన్నారు భోగాపురం పేరు అంతర్జాతీయ విమానాశ్రయానికి పెట్టలేదని ఇది జిల్లా కి అవమానం అనే బాధ కనీసం ఎమ్మెల్యే లకు,మంత్రి, ఎంపీ లకు లేకపోవడం విచిత్రంగా ఉందని భీశెట్టి అన్నారు.



## ఏం కోడూరులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**మాడుగుల, సెప్టెంబర్ 9,జయ జయ హే**

మాడుగుల మండలం ఏం కోడూరు గ్రామ సచివాలయంలో, గ్రామ పెద్దల ఆధ్యర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిభిరం విజయవంతమైంది. ఈ శిబిరం లో సుమారుగా 75 మంది నేత్ర రోగులను పరీక్షలు చేసి కంటి ఆపరేషన్ కొరకు 20 మందిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు.ఈ కార్యక్రమంలో పెద్దలు పోతిన అర్జునరావు,అప్పాన భాస్కరరావు,శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ సత్య , శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్,నర్సింగ్ స్టాఫ్ కృష్ణవేణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఒకని మృతి

**మాడుగుల సెప్టెంబర్ 9 జయ జయహే**



విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఒమ్మలి గ్రామంలో జరిగింది. ఈ మేరకు ఎస్ఐ నారాయణరావు అందించిన వివరాల ప్రకారం ఒమ్మలి గ్రామంకి చెందిన నల్లబోయిన శంకరరావు (36) , అనే వ్యక్తి , ఒమ్మలి గ్రామ శివార్లలో పొలానికి వ్యవసాయ బోరు ద్వారా నీరు పెట్టే క్రమంలో విద్యుత్ మోటార్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు అతనికి కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. ఈ మేరకు మృతుని మామ మోదీ నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## రాధా-రంగా అభిమానుల సేవకు మహిళా నాయకత్వం

**రాజమండ్రి రూరల్ మహిళా అధ్యక్షురాలిగా పసుపులేటి దుర్గాదేవి నియామకం**

**రాజమహేంద్రవరం జయ జయహే సెప్టెంబర్10:**



ధవళేశ్వరంఆంధ్ర--తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి ఛారిటబుల్ ట్రస్ట్ (రి.నం. 327/2022) రాజమండ్రి రూరల్ మహిళా అధ్యక్షురాలిగా పసుపులేటి దుర్గాదేవిని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి) నియమించారు.ఈ సందర్భంగా దుర్గాదేవి మాట్లాడుతూ, ట్రస్ట్ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాధా--రంగా అభిమానులను మరింత ఐక్యం చేసి, మహిళలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ ట్రస్ట్ ఆశయాల సాధనకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. సేవే తన లక్ష్యమని, అభిమానుల సహకారంతో సామాజిక కార్యక్రమాలను విజయవంతం చేస్తానని పేర్కొన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పన్నాస పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, అభిమానుల సంక్షేమం, సామాజిక సేవ, యువతకు ప్రోత్సాహం ట్రస్ట్ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. త్వరలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కమిటీలను ప్రకటించి సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పసుపులేటి దుర్గాదేవికి అభినందనలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో మహిళా విభాగం మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థుల సమస్యలను తక్షణ పరిష్కరించాలి

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 9, జయ జయహే:**




ఎలమంచిలి నియోజకవర్గ కేంద్రమైన ఎలమంచిలిలో పీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ చేసి అనంతరం తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు చెల్లింపులు చెల్లించాలని, స్కాలర్షిప్లు చెల్లించాలని విద్యార్థి నాయకులు బి.రాజేష్, పలు విద్యార్థి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రం నుండి కళాశాలలో అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## నిజం గెలిచి మూడేళ్లు

**మునగపాక, సెప్టెంబర్ 9, జయ జయహే:**



మునగపాక మండల కేంద్రం మునగపాక టిడిపి కార్యాలయంలో నిజం గెలిచి మూడు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ అధ్యక్షతన ఎలమంచిలి టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండల టిడిపి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ మాట్లాడుతూ గొడ్డలి పార్టీ తప్పుడు కేసులు పెట్టి, చంద్రబాబుని జైల్లో పెట్టినప్పటికీ అవన్నీ తప్పుడు కేసులు అని, నిజం కాదని తప్పుడు కేసులని రుజువు కావడంతో నిజం గెలిచి బయటకు వచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆధారాబిమానాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెన్నంటే ప్రజలంతా ఉంటారని, నీతికి నిజాయితీకి మారుపేరుగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని విజయ్ అన్నారు. తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఆడారి జానకి మాట్లాడుతూ చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టినా, ఎవరు ఏం చేయలేరని, నిజాయితీకి మరో రూపమే సీఎం అని, రాష్ట్ర ప్రజలంతా ఆయన వెనకనే ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి డైరెక్టర్ బీలా స్రవంతి, టిడిపి నాయకులు దొడ్డి రమేష్, కాండ్రేగుల శంకర్, వుల్లింగుల గోవింద, సాంబశివ, నాగేష్, దాడి శివ, జగన్నాధ రావు, ఎర్ర రాము తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన గవరవరం వంతెన?

**చోడవరం : సెప్టెంబరు 9 , జయ జయహే**

చోడవరం మండలం గవరవరం శారదా నదిపై గల వంతెన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వంతెన పై పెరిగిన పిచ్చి మొక్కలు, వంతెన పై విద్యుత్ దీపాలు నెలలు తరబడి వెలగక పోవడం తో మందుబాబులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారిందనీ చెబుతున్నారు. వంతెన పై పిచ్చి మొక్కలు పెరగడం వల్ల వంతెన ఉనికికే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ లైట్లు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు, విచ్చలవిడిగా మద్యం సేవించి సీసాలు అక్కడ వదిలివేయడంతో, వాహనదారులు, పాదచారులు పలు ప్రమాదాలు బారిన పడుతున్నారు. అధికారులు పాలకులకు విషయం తెలిసినప్పటికి, చోద్యం చూస్తున్నారే తప్ప, చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సాయంత్రం 6 దాటితే రవాణా సౌకర్యం లేవు లేకపోవడంతో, నడుచుకుని వంతెన దాటాలంటే మహిళలు భయంతో బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . వంతెనపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించాలని గ్రామస్తులు, ప్రజా సంఘాలు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రారంభమైన పోషణ మాస ఉత్సవాలు

**మాడుగుల సెప్టెంబర్ 9 జయ జయహే**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించ తలపెట్టిన 9వ జాతీయ పోషణ మాస ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 8 వరకు నెలరోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం లో భాగంగా ఎం గదబూరు ,మాడుగుల 3అంగన్వాడి కేంద్రాల్లో తల్లులతో సమావేశాలు నిర్వహించి వారికి పోషకాహారం కోసం అవగాహన కల్పించారు. ఈ ఏడాది ఆహార వైవిధ్యం, తగినంత ప్రోటీన్ అంగన్వాడి కేంద్రాల్లో తాజా వేడి భోజనం, సమాజ భాగస్వామ్యం, జవాబు దారితనశీ,పోషణ బాల్య వికాసానికి ప్రారంభ ప్రేరణ ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి ఐదు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పైన పెట్టిన అంశాలపై ఈ నెల రోజు ల కార్యక్రమాలు అంగన్వాడి కేంద్రాల్లో గ్రామ స్థాయిలో నిర్వహిస్తామని సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి తెలిపారు.



## మట్టి వినాయక ప్రతిమలను పూజించండి

**మాడుగుల సెప్టెంబరు 9 జయ జయహే**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాన్ని పూజించాలని మాడుగుల తహసిల్దార్ కె. రమాదేవి అన్నారు. బుధవారం మాడుగులకు చెందిన భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు తాసిల్దార్ రమాదేవికి మట్టితో కూడిన వినాయక ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.భారత్ నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ఈ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని మొదట 300 మట్టి ప్రతిమలు పంపిణీ చేయడం జరిగిందని ప్రస్తుతం ఈ ఎడాది 1500 పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు. శనివారం ఉదయం మాడుగుల లో ఉచితంగా మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరీపట్టపుమహేష్ కుమార్,సిహెచ్ మధు, పేలూరి కృష్ణారావు, మణికంఠ, మానేపల్లి రామకృష్ణ,చందు పాల్గొన్నారు

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com